ప్రజాశక్తి

Vol. 6, no. 5

(Jan. 31, 1945)

బెజవాడ, 1945

Prajāśakti

Vol. 6, no. 5

(Jan. 31, 1945)

Bejavāḍa, 1945

Record no. 683

Regd. No M. 4486

0-2-0

ప్రజాశక్తి

సంపుటి 6 · బుధవారం 31-1-45 · సంచిక 5

కమ్యూనిస్టుపార్టీ నిధికి విరాళాలివ్వండి!

[కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రదేశంలో ప్రజాసామాన్యంకోసం చేసే పనిని ప్రజలు గుర్తిస్తున్నారు. కాంగ్రెసు - లీగు ఐకమత్యంకోసం, కాంగ్రెసు నాయకుల విడుదలకోసం, జాతీయప్రభుత్వ స్థాపనకోసం కమ్యూనిస్టులు చేస్తున్న పనిని ప్రజలు హర్షిస్తున్నారు. ఆంధ్రప్రజల రాజకీయ, ఆర్థిక అభ్యుదయంతోపాటు, సారస్వత, కళా విజ్ఞానాభివృద్ధికోసంకూడ కమ్యూనిస్టులు గావిస్తున్న కృషినిచూచి ఆంధ్ర విద్వాంసులు, ప్రజలు సంతోషిస్తున్నారు. ఈపని అంతా సాగించడానికి, రైతులు, కూలీలు, స్త్రీలు, పొలాలలో వరికోతలు కోసికూడ పార్టీకి డబ్బు ఇస్తున్నారు. ఒక్క ఆంధ్రలోనే పార్టీ పనిని కొనసాగించడానికి 1945 సంవత్సరానికి 1,50,000 రూపాయలు కావాలి. భారతకమ్యూనిస్టుపార్టీ నాయకుడు కామ్రేడ్ పి. సి. జోషి పార్టీఫండుకిచ్చిన విజ్ఞప్తి ముద్రిస్తున్నాం. పార్టీసభ్యులు, ప్రతిగ్రామంలో, ప్రతిఇంటికీవచ్చి పార్టీకి డబ్బు అడుగుతారు. ప్రజాసామాన్యమంతా పార్టీకి తమశక్తికొలది విరాళాలిచ్చి, పార్టీచేస్తున్న ప్రజాసేవ, దేశసేవకు తోడ్పడెదరని ప్రార్థిస్తున్నాం. ప్రతినెలా ఏ యే జిల్లాలో ఎంత వసూలైనది ప్రజాశక్తిలో ప్రకటించుతాం.

పు. సుందరయ్య.]

రహస్యంగా పనిచేసే కాలంలో కమ్యూనిస్టుపార్టీ కొలదిమంది మధ్యతరగతి కామ్రేడ్స్, రైతులు, కార్మికులు, యిచ్చే విరాళాలతో పోషింపబడుతూ వుండేది. పార్టీ, రైతులను, కార్మికులను సంఘటిత పరచింది. వారి ఆర్థికపోరాటాలను నడిపింది. ప్రజాసామాన్యంలో స్వాతంత్ర్య సందేశం వ్యాప్తి చేసింది. కమ్యూనిస్టుపార్టీ బహిరంగంగా పనిచేసే శక్తిని సంపాదించింది. నిషేధం తొలిగాక పార్టీ పని విస్తరించింది. దానితోపాటు పార్టీఖర్చులుకూడా హెచ్చాయి. 1942-43లో పార్టీ 6 లక్షల నిధి పోగుచేసింది. 1943-44లో 3 లక్షల నిధి పోగుచేసింది. ఇంతేగాక కరువునిధులకు మరెంతో వసూలు చేసి పంపింది.

మాపార్టీ అనుసరించుతున్న పాలసీ, నేడు ప్రతి దేశభక్తుడు, అభ్యుదయంకోరే ప్రతి వ్యక్తి అనుసరించాలసిన మార్గాన్ని చూపుతుంది. ఇంక ఈ యుద్ధకాలంలో భారత స్వాతంత్ర్యంరాదనే నిస్పృహభావాలకు మేము తావు యివ్వం. మన కర్తవ్యాన్ని నెరవేర్చితే మనం భారత స్వాతంత్ర్యాన్ని సాధించగలం. ఆసియా ప్రజలందరినీ విముక్తి చేయగలం. విశ్వమానవ కళ్యాణాన్ని స్థాపించగలం. ఇందుకు దేశభక్తిగల సంస్థలన్నీ కలసి ఐకమత్యంతో పనిచేయాలి.

మేముకాంగ్రెసుకోరుతున్న జాతీయప్రభుత్వ వివాదాన్ని బలపరుస్తాము. ప్రజలందరూ దేశభక్తులందరూ బలపరచునట్లు చేస్తాము.

కాంగ్రెసు నాయకులను విడుదల చేయాలనీ, కాంగ్రెసుపై నిషేధం తొలగించాలనీ, కోరుతాము. దేశభక్తులందరూ, ముస్లింలీగ్ కోర్కెను బలపరచునట్లు చేయడానికి కృషి చేస్తాము.

ముస్లింలీగ్ కోరుతున్న ముస్లింజాతుల స్వయం నిర్ణయహక్కును, స్వతంత్రప్రభుత్వాలను బలపరుస్తాము. ముస్లింప్రజల ఈ న్యాయమైన కోర్కెను కాంగ్రెసుచే అంగీకరింప చేయడానికి కృషిచేస్తాము.

భారతీయులం ఒకరినొకరు అపార్థంచేసి కొన్నంతకాలం, భేదభావం విసర్జించి ఐక్యత నిర్మించనంతకాలం, మన మాతృదేశానికి స్వాతంత్ర్యం రాదు; ముస్లింప్రజలకు పాకిస్తాన్ రాదు. అందుచే మనదేశభక్తులందరి ప్రధాన కర్తవ్యం నేడు కాంగ్రెస్ - లీగ్ ఐకమత్యం నిర్మించుటేనని మా నిశ్చితాభిప్రాయం.

మేము ఎడతెగకుండా కాంగ్రెసు - లీగ్ ఐక్యత ఒకటే మనదేశ విముక్తికి మార్గమని ప్రచారంచేస్తున్నాము. అపుడే కాంగ్రెసు నాయకులను విడుదల చేయించుకోగలం, రాజకీయ ప్రతిష్టంభన తొలగించి తాత్కాలిక జాతీయప్రభుత్వాన్ని ఏర్పరచుకోగలుగుతాము.

మనలో మనం ఐకమత్యం కావాలని నిశ్చయించుకుంటే మనను చీల్చగలిగినవాడెవడు? మాతృదేశ స్వాతంత్ర్యం న్యాయమైన హక్కు. అది మన జన్మహక్కు. మన ప్రజలందరి ఐకమత్యబలంతో మనం సాధించి తీరుతాం. పెద్దనాయకులు కదలక మెదలక కూర్చున్నప్పటికీ మేము సంపూర్ణ విశ్వాసంతో అందుకొరకే కృషిచేస్తున్నాం.

★

పీడితులైన ప్రజలకు సేవచేయడానికి మేము సర్వవిధాలా కృషిచేస్తున్నాము. మా కామ్రేడ్సు చేసే నిరంతరశ్రమ, స్వార్థత్యాగం చూచినవారంతా మెచ్చుకుంటున్నారు. మా శిక్షణ చూచినవారందరూ అభినందించుతున్నారు.

మాకు విరాళాలు యిచ్చేవారంతా మాపార్టీ ఎంత స్వల్పఖర్చుతో నడుపబడుతూందో ఎరుగుదురు. వారిచ్చేప్రతిదమ్మిడీ ప్రజాసేవకు వినియోగించ బడుతుందని వారికి తెలుసు.

మేము ప్రజలలో దేశభక్తిని, ఉత్సాహాన్ని పెంపొందచేయడానికి కృషిచేస్తాం. ఇందుకొరకు దేశభక్తులందరి సహకారం ఆహ్వానించుతాము. కాంగ్రెసు - లీగ్‌ల సహకారాన్ని అపేక్షించుతాము. ఈ విధమైన సహకారం ద్వారానే జాతీయైక్యతను నిర్మించగలమని విశ్వసించుతాము. ప్రజలందరూ మా కృషికి తోడ్పడాలని, మమ్ము ఆశీర్వదించాలని కోరుతాము.

★

మార్క్సు, లెనిన్ సిద్ధాంతాలు, జాతీయైక్యతను నిర్మించడానికి మాకు స్పష్టమైన మార్గం చూపుతాయి. అందుకొరకు అకుంఠిత దీక్షతోను, స్వార్థత్యాగంతోను కృషిచేయడానికి అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని కలుగస్తాయి.

మన జాతిప్రయోజనాలు కాపాడటం, మన ప్రజలకు సేవచేయడమే మాపార్టీ పరమావధి. సభ్యులందరకు ప్రజాసేవయే ప్రధానవిధి. మాపార్టీ పొరపాటుచేసినవారిని తప్పుచూపించి దిద్దుతుంది. ద్రోహిని నిర్దాక్షిణ్యంగా తొలగించివేస్తుంది.

మా పార్టీపాలసీ, మా ప్రజా కార్యక్రమం గమనించి ప్రజలంతా మా పార్టీకి విరాళాలు యిస్తారని ఆశించుతున్నాము.

★

ఆగస్టు ఘటనల తరువాత దేశంలో కాంగ్రెసు ప్రతిష్టను కాపాడిందీ, సామ్రాజ్యవాదుల దుష్ప్రచారాన్ని ఎదుర్కొన్నదీ కమ్యూనిస్టు పార్టీయేనని కాంగ్రెసువాదులు గుర్తించాలని కోరుతాము.

ముస్లింజాతుల స్వయంనిర్ణయహక్కును ప్రచారంచేసి, కాంగ్రెసుచే అంగీకరింపచేయడానికి మా పార్టీ ప్రయత్నించింది.

కాంగ్రెసు-లీగ్ ప్రధాన రాజకీయపార్టీలు. రాజకీయభేదాలతో ఒకరికి ఒకరు దూరంగా వుంటే, మీకంటేచిన్నదైన కమ్యూనిస్టుపార్టీ మీ యిద్దరిమధ్య ఐకమత్యం నిర్మించడానికి కృషిచేసింది. మీరిద్దరూ కలసి మన మాతృదేశ స్వాతంత్ర్యం సాధించాలని కోరుతూంది. మాతో మీ కెలాంటి అభిప్రాయభేదాలున్నా, మా కృషిని మీరు బలపరచుతారని, మా పార్టీనిధికి సాయంచేస్తారనీ ఆశించుతాము.

అభ్యుదయం కోరే మేధావులారా! మీరు విజ్ఞానజ్యోతిని ప్రజలకందజేస్తూ, విదేశ పరిపాలనవల్ల దేశంలో ఆవరించిన అంధకారాన్ని పటాపంచలుచేయ కృషిచేస్తున్నారు. మీరు మనదేశంలోకూడ, సోవియట్ యూనియన్‌లోవలె సంస్కృతి, విజ్ఞానం, కళలు, వైద్యం వృద్ధిచెందాలని కోరుతారు. మా పార్టీ అలాంటి ఆశయంతో పనిచేసే సోదరబృందం. మా పార్టీనిధికి మీరు ఉదారంగా విరాళాలిస్తారని ఆశించుతాము.

సోదరీమణులారా!

కమ్యూనిస్టు మహిళలు రైతుస్త్రీలలోను, కార్మిక స్త్రీలలోను పనిచేస్తున్నారు. మహిళా ఉద్యమం నిర్మించుతున్నారు. మీరు మాపార్టీ నిధికి శక్తికొలదీ తోడ్పడతారని ఆశించుతాము.

విద్యార్థులారా! యువకులారా! మీ సంఘాలను నిర్మించడానికి కమ్యూనిస్టులు సాయపడ్డారు. చెప్పుడుమాటలు విని విధ్వంసక చర్యలలోకి వెళ్ళకుండా మిమ్ములను కాపాడాడు. మాపార్టీ ఐక్యవిద్యార్థి ఉద్యమం నిర్మించడానికి కృషిచేస్తూంది. మీరు మాపార్టీనిధికి విరాళాలిస్తారని ఆశించుతాము.

రైతుసోదరులారా! మీరే మాపార్టీని రహస్యదినాలలో కాపాడారు. నేడు మాపార్టీలో అధిక సంఖ్య రైతుబిడ్డలే. మీరు పార్టీనిధికి డబ్బిచ్చి పోషించారు. మరల ఉదారంగా విరాళాలిచ్చి పార్టీని పోషించాలని కోరుతాము.

కార్మిక సోదరులారా! పార్టీ కార్మికసంఘాలను నిర్మించి బలపరచడానికి సర్వశక్తులు వినియోగించుతోంది. అధికధరలవల్ల మీరు బాధపడు మాటనిజమే. కాని కమ్యూనిస్టు పార్టీని పోషించుకోడం కార్మికులవిధి. చైతన్యవంతులైన సోదరులు ఒకనెల జీతం పార్టీకివ్వాలని కోరుతాము.

పార్టీసభ్యులారా! మనపార్టీ సభ్యులన్ని విషయాలలోనూ ప్రజలకు ఆదర్శంగా వుండాలి. [illegible]

ఉత్తమ ఆంధ్రజాతీయ గీతానికి రు 116 లు

ప్రియమైన సుందరయ్యగార్కి,

మీరు ఉత్తమ ఆంధ్రజాతీయ గీతానికి కమ్యూనిస్టుపార్టీ తరఫున యిస్తామన్న 116 రూపాయలు నేను యిస్తాను. ఇందుకు అంగీకరించగలరని నమ్ముతాను. మనదేశంలో కూడా కమ్యూనిస్టుపార్టీ యింత అభివృద్ధికి వచ్చినందుకు గర్వించదగిన విషయము. కొంతమంది వ్యతిరేకులు వున్నా హృదయమున్న ప్రతి దేశభక్తుడు మీ నిష్కళంకమైన దేశభక్తి, కాంగ్రెసుభక్తి, సక్రమమైన రాజకీయపాలసీ, అపారమైన ప్రజాసేవ, కొంతకాలమునకైనను గుర్తించకతప్పదు. జోషీగారువ్రాసినట్లు నిజముగా కమ్యూనిస్టుపార్టీలోకి వచ్చేవారంద[illegible] మణిపూసలలాంటివారే. పార్టీకి అవసరమైన డబ్బును కమ్యూనిస్టులు కాని [illegible] వంటివాండ్లవద్దకూడా వసూలుచేయుటకు మీకు హక్కువుంది. మధ్యతరగతి [illegible]దరు యిందుకు వప్పుకుంటారని నా నమ్మకము. అభివందనములు. శలవు.

జానకీపురం.
21—1—45.

ఇట్లు,
పాటిబండ్ల రఘుపతిరావు.

శ్రీ పాటిబండ్ల రఘుపతిరావుగారు, తమ వాగ్దానం ప్రకారం రు. 116 లు మాకు పంపారు. ఆంధ్రజాతీయ వికాసానికి, కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధికి వారు చూపుతున్న ఆదరాభిమానాలకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను.

— పుచ్చలపల్లి సుందరయ్య

Microfilmed from photocopy

★ సంపాదకీయం

స్వాతంత్ర్య దినోత్సవాలపై ప్రభుత్వ నిషేధాజ్ఞలు

స్వాతంత్ర్య దినోత్సవాలను జరుపరాదంటూ ప్రభుత్వం నిషేధించింది. కొన్నిచోట్ల 56 ఇండియా రక్షణ చట్టంక్రిందను, మరికొన్నిచోట్ల 144 సెక్షను క్రిందను వూరేగింపులు, జండాప్రతిష్టాపనలు, సభలు జరుపరాదంటూ నిషేధించారు. రిజర్వుపోలీసు లారీలు గస్తీతిరుగుతూ అనేకచోట్ల అనవసర ఆర్భాటాలు చేశాయి. భీమవరం, కోలవెన్ను వగైరాచోట్ల ప్రజాసేవకులను అరెస్టుచేసి పోలీసుస్టేషనులకు తీసుకుపోయారనే వార్తలుకూడ వచ్చాయి.

ప్రభుత్వం యీవిధంగా ఇండియారక్షణ చట్టాన్ని ఉపయోగించి ప్రజల పౌరసత్వహక్కులకే భంగం కలిగించడం అక్రమం. ఇండియా రక్షణచట్టంయొక్క ఆశయం యుద్ధకృషికి, దేశరక్షణకు భంగం జరుగకుండా అపుచేయడమైవుంది. అలాంటి ప్రమాదపరిస్థితులు దేశంలో నేడు ఏమీలేవు. ప్రజలు, దేశనాయకులు అలాంటి కార్యక్రమానికి వ్యతిరేకులని తేటతెల్లమయింది. ఈ సమయంలో స్వాతంత్ర్యదినోత్సవాలను నిషేధించడమంటే ప్రభుత్వపు మూర్ఖత్వాన్ని మాత్రమే తెలుపుతుంది.

స్వాతంత్ర్యం మానవులందరి జన్మహక్కు. భారత ప్రజలందరి హృదయాలలో ప్రజ్వరిల్లుతున్న స్వాతంత్ర్యజ్యోతిని ఏ నిరంకుశత్వమూ ఆర్పలేదు. ఆ దివ్యజ్యోతి వెలుగులను వ్యాప్తిచెందకుండా ప్రభుత్వనిషేధాజ్ఞలు అరికట్టలేవు.

ఈ సత్యాన్ని ప్రభుత్వం ఎంతత్వరగా తెలుసుకుంటే అంతమంచిది. దేశంలో ప్రజాపలుకుబడి గలవారెవరూ ప్రభుత్వపై ఇరిని బలపరుచుటలేదు. పైగా నిరసించుతున్నారు. జాతీయనాయకులను విడుదలచేసి రాజకీయ ప్రతిష్టంభన అంతమొందించాలని కోరుతున్నారు. ప్రజలను కరువుకాటకాలనుండి రక్షించడానికి జాతీయ ప్రభుత్వం ఏర్పడాలని కోరుతున్నారు.

కాంగ్రెసు-లీగులు ఐక్యమై కేంద్రంలోనూ, రాష్ట్రాలలోను సంయుక్త మంత్రివర్గాలను నిర్మించడానికి కృషి చేయాలి. అప్పుడే బ్రిటీషు సామ్రాజ్యవాదుల ఆటల్ని అరికట్ట గలుగుతాము. ఇప్పటి ప్రభుత్వం జారీచేసిన అవకతవక నిషేధాజ్ఞలువంటివి లేకుండా చేయగలుగుతాము. ప్రజల పౌరసత్వహక్కులు కాపాడి, స్వాతంత్ర్య సందేశాన్ని దేశమంతటా మారుమ్రోగునట్లు చేయగలుగుతాము.

★

ముస్లిం మహాకవి అస్తమయం

పండితుడూ, తాత్వికుడూ, కవీ అయినఉమర్ అలీషాగారు మొన్న 23 వ తేదీన, పర్వాపురంలో అకస్మాత్తుగా చనిపోయారు.

చాలాకాలం కాంగ్రెసువాదిగాను, తరువాత ముస్లింలీగరుగాను, రాజకీయాలలో పనిచేస్తూవచ్చారు. కేంద్రశాసనసభ్యులు. మతసామరస్య ప్రబోధములైన ప్రబంధాలను రచించారు.

బహుళ గ్రంథకర్తలును, కవియునైన ఉమర్అలీషాగారి అకాలమరణానికి చింతిల్లుచున్నాం. వారి కుటుంబానికి

ఐక్యతద్వారానే స్వాతంత్ర్యం - పాకిస్థాన్ సాధించగలము

అహమ్మదాబాదు సభలో జిన్నాగారి సుభాషితాలు

ఈనెల 19వ తేదీన ముస్లిం విద్యార్థులముందు జిన్నాసాహెబ్ ఉపన్యసించారు. ముస్లింలీగు ఆశయాలను, పాకిస్థాన్ అవుసరాన్ని గురించి స్పష్టంగా వివరించారు. ఇతర ముస్లిమ్ దేశాలతోకలసి ముస్లిం సామ్రాజ్యం స్థాపించాలని కోరుతున్నారనే ఆక్షేపణ నిరాధారమైనది: శుద్ధ అబద్ధమన్నారు.

"అక్బరు, ఔరంగజేబు లేక చంద్రగుప్తుడునాటి ప్రభుత్వాలను అవి ఎంతమంచివైనా మనం కోరడంలేదు. మనం ప్రజాప్రతినిధుల ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ప్రజావిశ్వాసాన్ని చూరగొన్న ప్రభుత్వాన్ని కోరుతున్నామని" అన్నారు.

"వైస్రాయి కలకత్తా ఉపన్యాసంలో భారతదేశానికి శస్త్రచికిత్స అవుసరంలేదని చెప్పారు. బ్రిటీషుప్రభుత్వం, భారతదేశం ఒకటిగా వుండాలంటున్నదంటే, అది హిందువులుకోరే అఖండ హిందూస్థానును బలపరచుటలేదు.... సామ్రాజ్యవాదులు హిందువులను ముస్లిములను ఒకే ప్రభుత్వంక్రింద వుంచి తాము మధ్యవర్తులుగా నాటకమాడుతామను కొంటున్నారు. రొట్టెముక్కకై తగువులాడిన రెండు పిల్లులకు మధ్యవర్తిగావుండి రొట్టెను మ్రింగిన కోతివలె పెత్తనం చేయాలనుకొంటున్నారు.

"మేము పాకిస్థాన్‌కొరకు పోరాడటానికి, మరణించడానికి, సర్వత్యాగాలు చేయడానికి సంసిద్ధత తెలుపుతున్నామంటే కేవలం ముస్లిములు అధిక సంఖ్యాకులుగావున్న ప్రాంతాలకొరకు మాత్రమేకాదు. భరతఖండ మంతటి స్వాతంత్ర్యంకొరకుకూడ పోరాడుతున్నాము. బ్రిటిషు ప్రభుత్వాన్ని ఇచటినుండి పారదోలనిదే మాకు పాకిస్థాన్ ఎలా వస్తుంది? రాదుగదా! అందుచే మేము పాకిస్థాన్‌కొరకు ఎంత తీవ్రంగా పోరాడితే అంత తీవ్రతతో భారతదేశమంతటి స్వాతంత్ర్యంకొరకు పోరాడుతున్నామన్న మాట."

ఐకమత్యమే కార్యసాధనము

అహమ్మదాబాద్ పత్రికా విలేఖరులవద్ద మాట్లాడుతూ జిన్నా గాంధీకి తన సంసిద్ధతను యిలా వెల్లడించారు:

"నన్ను చూడటానికి మీరువస్తారా లేక మిమ్మలను చూడటానికి నేనువస్తానా అనే విషయం ముఖ్యంకాదు. గాంధీగారిని కలసికోడానికి నేను ఎచటికైనాసరే వస్తాను. ఎంత దీదవానిని కలసికోడానికైనా నేను సంసిద్ధమైనపుడు, కోట్లకొలది హిందూప్రజల నాయకుడైన గాంధీజీని కలసికోడం నాకెంత సంతోషమో వేరుగా చెప్పనక్కరలేదు" అని జిన్నా చెప్పారు.

తరువాత జిన్నాగారు గాంధీజీ నుద్దేశించి యిలాచెప్పారు: "మీరు 25 సంవత్సరాలుగా మీమార్గాన పనిచేశారు. మీరు నాకు 2 సంవత్సరాలు అవకాశం యివ్వండి. నన్ను అనుసరించండి. దీని అర్థం, నేను భారతీయులందరికి నాయకుణ్ణి కావాలని కోరుతున్నానని కాదు. లేక డిక్టేటరును కావాలనీ కోరుటలేదు. పాకిస్థాన్ కే కానివ్వండి, హిందూస్థాన్ కే కానివ్వండి, స్వాతంత్ర్యం సంపాదించడానికి ప్రధాన అవుసరం ఐకమత్యం. ఈ సంయుక్త ప్రతిఘటనలో నేను నా కర్తవ్యాన్ని నెరవేర్చుతాను."

బ్రిటిషు ప్రభుత్వం పోనిదే పాకిస్థాన్‌ను స్థాపించలేమని చెపుతూ జిన్నా యిలా అన్నాడు. "మేము పాకిస్థాన్ తీసుకునేది హిందువులనుంచికాదు. మీరు హిందూస్థాన్ పుచ్చుకొనేది ముస్లిములనుంచి కాదు. రెండిటినీ బ్రిటిషువారి చేతుల్లోనుంచి గుంజుకోవాలి. అందుకు సాధనము సంయుక్త ప్రతిఘటనే. హిందూ-ముస్లిం ఐక్యత ఒకటే మార్గం. గాంధీజీ ముస్లిముల కోర్కెను అంగీకరించినంత మాత్రాన హిందూ-ముస్లిం ఐకమత్యం అవుసరం తీరిపోదు. ఒడంబడిక ఫలితంగా మనలో మనకు తగవులు వుండవు. పాకిస్థాన్, హిందూస్థాన్‌లలో వుండేవార మందరంకలసి అధికారాన్ని బ్రిటిషువారి చేతుల్లోనుంచి లాక్కోవాలి. స్వతంత్రులమై స్వపరిపాలన స్థాపించుకోవాలి."

ఇదేవిధంగా జిన్నాగారు పాకిస్థాన్ సాధించడమంటే భారతదేశ మంతటి స్వాతంత్ర్యం సాధించడమేనని వివరించారు. ముస్లింలీగ్ కార్యదర్శి లియాఖత్ అలీఖాన్‌సాహెబ్ కూడ మద్రాసులో ఉపన్యసించుతూ అవే విషయాలను స్పష్టపరచారు.

కాంగ్రెసువాదుల కర్తవ్యం

లీగునాయకులు చేసిన తేటతెల్లమైన ప్రకటనలను కాంగ్రెసునాయకులు గుర్తించాలి. పాకిస్థాన్ అంటే వున్న అనవుసర అనుమానాలను వీడాలి. పాకిస్థాన్ కోర్కెలో ముస్లిం జాతుల స్వయంనిర్ణయ హక్కు యిమిడివుందని గ్రహించాలి.

శ్రీమతి సరోజినీదేవి మద్రాసు ఉపన్యాసంలో అన్నట్లుగా "మూడోపార్టీ వున్నంతకాలం సమాధానం కుదరదని కొందరు చెప్పేవాదం తలనొప్పి కలిగిస్తోంది. మన మధ్యగల విభేదాలకు మనమే బాధ్యులం. సమాధానానికి కూడ మనమే బాధ్యులం. మూడోపార్టీమీద బాధ్యతవేసి ఆత్మసంతృప్తి చెందడంవల్ల దేశానికి మేలుకలుగదు."

కాని 20వ తేదీ బందరు ఉపన్యాసంలో గోగినేని రంగనాయకులు దీనికి విరుద్ధంగా లీగ్‌ను, జిన్నాను నిందించారు. "స్వాతంత్ర్య భావోదయానికి ముస్లింలీగు, జిన్నాగార్లు వల్లతెరవలె అడ్డుపడ్డారని" ఆక్షేపించారు. ఇలా నిందించడం నేలవిడిచి సాముచేయడం వంటిది. ముస్లిముల ఆశయం స్వాతంత్ర్యమే. భారతీయులందరుకోరే గమ్యస్థానం స్వాతంత్ర్యమే. దీన్ని కూడా సందేహించడం ఆత్మహత్యాకరం.

శ్రీమతి సరోజిని అన్నట్లుగా "కాంగ్రెసు - లీగుల మధ్య సమాధానం లేకుండా మనదేశం, మన జాతీయోద్యమం ఒక అడుగుకూడ ముందడుగు వేయలేదు. సమాధానం కొరకు మనమందరం కృషిచేయాలి; ఎంతత్వరగా అదికుదిరితే మనస్వాతంత్ర్యం అంతత్వరగా లభించుతుంది."

వెంటనే కాంగ్రెసునాయకులు, లీగ్ నాయకులు కలసి చర్చించాలి. రాష్ట్రాలలోను, కేంద్రంలోను సంయుక్తమంత్రివర్గాలను ఏర్పరచడానికి కృషిచేయాలి. అపుడే ప్రజలను కరువుకాటకాలనుండి రక్షించగలుగుతారు. భారత ప్రజలందరుకోరే స్వాతంత్ర్యం, ముస్లింజాతులుకోరే పాకిస్థాన్ సాధించగలుగుతాము.

జోహారులు

కామ్రేడ్ లోకయ్య 1942లో కమ్యూనిస్టుపార్టీలోచేరాడు. కృష్ణాజిల్లా, కాటూరుగ్రామం. కొంతకాలం విద్యార్థిరంగంలో పనిచేశాడు. తరువాత రైతాంగప్రజాసేవలో పాల్గొంటూవుండేవాడు. 1944కృష్ణకాల్వలమరమ్మతులోస్వయంగాశ్రమచేశాడు. ఈ కామ్రేడ్‌కు మాయదారి జ్వరంవచ్చి డిశంబరులో నోటిమాట పడిపోయింది. రక్తం కక్కేవాడు, అలాంటి స్థితిలో కూడ యీ ప్రజాసేవకునికి తనపార్టీపై ఎంత ప్రేమో చూడండి! కామ్రేడ్స్‌ను సైగలతో దగ్గరకు పిలిచాడు. పార్టీనిధికి రు. 15-0-0 లు యిచ్చాడు.

సోదరా! నీలాంటి సైనికులను కన్న కమ్యూనిస్టుపార్టీ ధన్య! మరణశయ్యపై కూడ కర్తవ్యాన్ని మరువని నీకు మా జోహారులు.

దామెర్ల రామరాయ వర్ధంతి

1945 ఫిబ్రవరి 6 వ తేదీన సుప్రసిద్ధ చిత్రకారుడైన శ్రీ దామెర్ల రామారావుగారి వర్ధంతి ఆంధ్రరాష్ట్రంలో అన్ని ప్రదేశాల్లో జరుపగోరుచున్నాము.

ఇట్లు,
తుమ్మల వెంకటరామయ్య,
(కార్యదర్శి ఆంధ్రరాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం.)

ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు ★ ★ వ్యతిరేకులసభ - బందరు

రంగా, కాశేశ్వరరావుగార్ల ప్రవచనాలు

— ప్రత్యేక విలేఖరి.

ఈనెల 20, 21 తేదీలలో మచిలీపట్టణంలో ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెసు జరుగుతుందనీ, ఆంధ్రప్రముఖులు అనేకమంది వస్తారనీ పత్రికలు ప్రకటించాయి. ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషనుకు వ్యతిరేకంగా రంగాముఠా దీనిని ఆర్గనైజు చేసింది. కాశేశ్వరరావుగారి సపోర్టు వుంది. విద్యార్థులకు వీరు చూపే మార్గమేమిటో? ఇచ్చే కార్యక్రమం ఏమిటో? తెలుసుకుందామని సభకువెళ్లాను.

మహాసభకు మొత్తం 250 మంది ప్రతినిధులు వచ్చారు. వీరిలో మెజారిటీ విద్యార్థులు కానేకాదు. రంగాముఠాను, కాశేశ్వరరావుగారి రాజకీయాలను బలపరచేవారు రాష్ట్రమంతటనుంచి పోగయ్యారు. కమ్యూనిస్టులను దుమ్మెత్తి పోయడానికే యీసభ జరుపుతున్నామనీ, కళాప్రదర్శనాలు అందుకే చేస్తున్నామనీ వీరుడబ్బావాయించుకున్నారు. ఈసంగతి తెలసి ముందుగానే కమ్యూనిస్టుల తరపున వెంకటరామశాస్త్రిగారు బందరులో కాంగ్రెసు పెద్దలను, కాశేశ్వరరావును, కలసికొని అలా చేయడం శ్రేయస్కరంకాదనిహెచ్చరించారు. అలా జరగకుండా చూస్తామని వీరు హామీ యిచ్చారు. రెండోవైపున పోలీసులకు అర్జీ పెట్టుకొని మద్దతు తెప్పించుకున్నారు.

కాశేశ్వరరావు, రంగాగార్లను, బండిలో ఎక్కించి షుమారు 300 మందితో వూరేగింపు బయలుదేరింది. గాంధీజీకి, కాంగ్రెసుకు జేజేలు కొడుతూ నినాదాలతోపాటు, 'కమ్యూనిస్టుపార్టీ నశించాలి' 'జోషీముఠా నశించాలి' నీ, 'కమ్యూనిస్టులు దేశద్రోహులు, పంచమాంగదళం' అనీ అరచారు. "కాంగ్రెసునాయకుల విడుదల చెయ్యాలి. హిందూ-ముస్లిం ఐక్యతకావాలి-విద్యార్థుల ఐకమత్యం అవ్వాలి" అనే పిలుపు మచ్చుకైనా వినపడలేదు. కమ్యూనిస్టులు, దూషణ వుండదని హామీయిచ్చిన కాశేశ్వరరావు ఆ పిచ్చికేకలు వేస్తూంటే కదలక మెదలక కూర్చున్నారు.

బహిరంగ సభ

ఉదయం పిచ్చికేకలవల్ల ఏదో తిట్టులాట, దెబ్బలాట జరుగుతుందని వదంతులు పట్టణమంతా వ్యాపించాయి. ఆర్గనైజర్లు పిలుచుకు తెచ్చుకున్న పోలీసుబవాన్లు సభలో అలంకరించారు. ఈ హడావుడివల్ల సాయంత్రం సభకు షుమారు 3 వేలు వచ్చారు. వీరిలో వినోదం చూద్దామని వచ్చినవారున్నారు. కమ్యూనిస్టులను తిడితే నోరు మూయించుదామని వచ్చిన కమ్యూనిస్టు అభిమానులున్నారు.

అవినీతికరంగా ప్రవర్తించినందుకుకమ్యూనిస్టుపార్టీనుంచి వెడలగొట్టబడిన యన్. వి. యస్. ప్రసాద్ జెండాను ఎగురవేశారు. ఆచంట రుక్మిణమ్మగారు సభను ప్రారంభించింది. కమ్యూనిస్టులకు వేరే పార్టీవుంది. కాబట్టి కాంగ్రెసులో వుండరాదంటున్నానన్నది ఆవిడ.

ఈమెగారికి జవాబుగా గాంధీజీ లార్డుసామ్యూల్‌కు 1943, మే 15 తేదీన వ్రాసినజాబునుంచి కొన్ని వాక్యాలు ఉదహరించుతాను. కాంగ్రెసు నీరంకుశపార్టీ అనే ప్రభుత్వనిందకు సమాధానంగా గాంధీజీ యిలా అన్నాడు. "కాంగ్రెసు డిమాక్రసీవైపు అనుగమించుతున్న అభ్యుదయసంస్థ. సంపూర్ణస్వాతంత్ర్యము అంగీకరించిన ప్రతివారు 4 అణాలు చందా చెల్లించి సభ్యులుకావచ్చు.....కాంగ్రెసులోనేపార్టీలు వున్నాయి. అందుచే కాంగ్రెసునిరంకుశ (totalitarian)పార్టీకాదు." అని గాంధీజీ స్పష్టంగా సమాధాన మిచ్చాడు. (Vide - Correspondence with Gandhi page 2)

ఒకవైపున గాంధీజీయే అలా ప్రభుత్వ నిందను ఎదుర్కొంటే, రుక్మిణమ్మగారు రెండుపార్టీలకు లామర్టీ వుండరాదనే పేరుతో కమ్యూనిస్టులను తొలగించడం సబబుకాదు.

రంగాగారి అవాకులు

తరువాత రంగా అధ్యక్షోపన్యాసం. ఈయన 1939 లో తీవ్రవాదులను కాంగ్రెసునుండి వెడలగొట్టాలనే వల్లభాయి వాదనను తాము అపుడు ఎదిరించి చాలా తప్పుచేశామన్నారు. ఇది ఎలా వుందంటే, మద్రాసులో రిక్షాపై వెళుతూ వీధిలో దేవాలయం కన్పించగానే 'అడియేన్ దాసన్' అని చెంపలు వాయించుకునే భక్తుని ఆలాపనవలేవుంది.

ఇంకో సుభాషితం. "ఆగస్టు విప్లవాన్ని వ్యతిరేకించడంద్వారా కాంగ్రెసుకు కమ్యూనిస్టులు ద్రోహంచేశారు" అన్నారు. ఆగస్టు తీర్మానంలో నాయకుడుగా ఎన్నుకోబడిన గాంధీ మహాత్ముడు తాను పోరాటం నడుపలేదని స్పష్టంగా పదే పదే ప్రకటించారు. కాంగ్రెసు అధ్యక్షుడు అబుల్ కలాం ఆజాద్ ఆగస్టుఘటనలు కాంగ్రెసు తెచ్చిన పోరాటం కాదని తేటతెల్లంచేశాడు. వైస్రాయికివ్రాసిన జాబులో.

ఆగస్టు రోజుల్లో రైలుపట్టాలు పీకడమే విప్లవమని రంగా భ్రమపడి వుండవచ్చు. కాని ప్రభుత్వంవేసిన నిందను ఎదుర్కొంటూ గాంధీజీ, ఆజాద్‌లు ఆగస్టుఘటనలు కాంగ్రెసువుద్యమం కాదని స్పష్టంచేశాక నేడు 1945 లో రంగా ఆగస్టు విప్లవంలో కమ్యూనిస్టులు పాల్గొనలేదని నిందించడం ఎందుకు? ఎవరేం చెప్పినా, ప్రపంచమంతా మారినా, తాను ఒకేమాట మీదుంటాననే మూర్ఖత్వమో! లేక తాను పట్టిన కుందేలుకు మూడేకాళ్ళని ధీమాయో! పాపం!

అసలు పోరాటమే కాంగ్రెసు నడుపనపుడు విప్లవం ఎక్కడ? దానికి కమ్యూనిస్టులు ద్రోహం చేయడమేముంది? ఆగస్టు రోజుల్లో "అవిగో జపాన్ విమానాలు! ఇవిగో బోసు సైన్యాలు! యుద్ధకృషికి నష్టం కలిగించడమే మొనగాడితనం. పట్టాలు పీకండి!" అని ప్రేరిన తలతిక్క యింకా వదలనివారే ఇలా అసహ్యంగా, అపసవ్యంగా మాట్లాడగలరు. తప్పులు అనేకమంది చెయ్యొచ్చు. స్పష్టంగా తెలిశాకనైనా తప్పు దిద్దుకోవడం ధీమంతుల లక్షణం. రంగాగారు ఊహూ! నేను మారనంటున్నారు.

తదనంతరం ముస్లింలీగుపై ధ్వజమెత్తారు. 'మనకు స్వాతంత్ర్యపువెలుగు కానవస్తున్న సమయంలో లీగు-జిన్నా అనేవారు నల్లతెరగా (బ్లాకు కర్టన్‌గా) అడ్డుపడ్డారట. 'జిన్నా కాన్యూటు రాజులాగా అడ్డుకూర్చుంటే కాంగ్రెసు తరంగాలు ముస్లిం ప్రజలలోకి వెళ్ళి జిన్నా తలక్రిందులై పోతాడట! జిన్నాను, లీగ్‌ను లెక్కచేయకుండా (బైపాస్‌చేసి) ముస్లిం ప్రజలను తమవైపుకు తిప్పుకుంటారట. 20 సంవత్సరాల చరిత్ర నేర్పిన గుణపాఠాన్ని రంగా ఏమీగ్రహించలేదు. ముస్లిం లీగు స్వయంనిర్ణయహక్కు, పాకిస్థాన్‌వంటి ప్రజా నినాదాలతోనే అభివృద్ధి చెందిందనీ, ఖిలాఫత్ ఉద్యమంలోనూ, స్వాతంత్ర్య వుద్యమాలలో పాల్గొన్నవారే అనేకమంది లీగ్‌లోకి క్రమంగా వెళ్ళారనే సత్యాన్ని గుర్తించడంలేదు. లీగ్ - జిన్నాగార్లతో సంబంధం లేకుండా ముస్లిం ప్రజలలోకి వెళ్ళతాడట పాపం! గొర్రె కొవ్వి కొండను ఢీకొందట. ఫలితం ఏమిటి? అందరికీ తెలసిందే. నేచెప్పనక్కరలేదు.

తరువాత రంగాగారు మహిళా వుద్యమంపైన దాడివెడలారు. "సీతాకోక చిలుకలలాగా తయారై భ్రమరకీటకాలులాగా జడలు విరబోసుకు తిరుగుతున్నారు. ఆడంగులనుపాడు చేస్తున్నారు". ఈ మాటలు ఏ ఛాందసుడో, ఏ నీచుడో నోటినుంచి వస్తే, ఖాతరు చేయనక్కరలేదు. వీరేశలింగంగారి కాలం నాటినుంచి మహిళాభ్యుదయంకోసం పనిచేసేవారిని నిందించే నీచులుంటూవచ్చారు. వీళ్ళ నిందలూ, శంకరాచార్యుల మతంవారి బహిష్కారపత్రాలుకూడా సంస్కరణోద్యమాన్ని ఆపలేకపోయాయ్. వీరేశలింగంగారు ఆంధ్ర జాతీయాభ్యుదయంలో యుగ పురుషుడుగా నిలచిపోయారు. నిందలు వేసినవాళ్ల పేరు తలచేవాళ్ళు లేకుండా దుమ్ములో కలిసిపోయారు. గాంధీజీ శిష్యత్వాన్ని కొత్తగా స్వీకరిందానని చెప్పుకుంటూన్న రంగాగారు ఈ నైచ్యానికి దిగజారడం ఎంతపతనం? వారికోసంగతి జ్ఞాపకంచేస్తాను. తమ సతి భారతీదేవిని సభలకు రంగాగారు మొదట్లో తెచ్చినప్పుడు అభివృద్ధినిరోధకులు, నీచులు ఏమని వాగేవారో, రంగాగారు నెమరుకు తెచ్చుకోడం మంచిది. అలాంటి నీచులనోరు మూయించేవాళ్ళం దేశభక్తులమంతా. రంగాగారూ! యిప్పుడైనా పొరపాటు తెలసికొని మహిళాఉద్యమానికి క్షమాపణ చెప్పుకుంటారా?

నిమ్మల ఉన్నతవిద్యకొరకు కాలేజీలు నిర్మించడాన్ని రంగా ఆక్షేపించారు. హోసమ్మ కాలేజీ పెట్టి స్త్రీలను పాడుచేస్తున్నారు అన్నారు. వాటివల్ల బానిసప్రవృత్తి ఎక్కువవుతుందట. రంగాగారు చదివిందీ, సభలో వున్న విద్యార్థులు చదివేదీ అలాంటి విద్యాలయాలల్లోనేగదా. వాళ్ళందరినీ మానెయ్యమంటారా? ఏదో స్థాయికొల్పోయిన మాటలకు అర్థమేముంది లెండి? ఇల్లాగే సరోజినీదేవిని "సెంపుడమ్మ"బయలుదేరిందంటూ అర్థంలేని ప్రలాపాలాడాడు.

ఇతర ఉపన్యాసాలు

ఉన్నవలక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ శారదానికేతనానికి సాయంచేయమనికోరారు.

అయ్యదేవరవారు లేచి తాము సరోజినీ అంతటివారమని తమ గొప్పతనాన్ని కొలుచుకున్నారు. కాంగ్రెసుకమిటీలు నిషేధింపబడినందున కాన్‌స్టిట్యూషనల్‌గా సరోజినీదేవికి ఎట్టి అధికారం లేదట. విద్యార్థులంతా తమవద్దకు వచ్చి కోరడంవల్ల గాంధీజీ సంపూర్ణ అనుమతితో విద్యార్థికాంగ్రెసు నిర్మించుకున్నారట. విద్యార్థిఫెడరేషను కోరేఐక్యతనునిరాకరించారు. కిరసనాయిల్‌కు, పేపరుకు ఐక్యత ఏమిటి? కాపీ కొట్టడానికి ఐక్యత ఏమిటి అని తప్పరించివేశారు. విద్యార్థులను నేడు ఎదుర్కొంటున్న పేపరు, కిరోసిన్ సమస్యలతో కాశయ్యకు ఎంత సామరూతో చూడండి! వాటిని కాపీకొట్టడంతో జతచేర్చాడు. ఎంత సిగ్గుచేటు! ఇలాంటిదే విద్యార్థి వుద్యమంతో సంబంధంలేని ఏమేమో సొదతో వీరి ఉపన్యాసం ముగిసింది.

తరువాత కొవ్వలి గోపాలరావుగారు (పశ్చిమగోదావరి కాంగ్రెసు అసెంబ్లీ కార్యదర్శి) ఉపన్యసించారు. వీరి మాటలలో కమ్యూనిస్టులపై తిట్లు లేనందున రంగాగారికి మాటు చాలలేదు. త్వరగా ముగించమని తొందరచేసి కూర్చోపెట్టారు.

ద్రోహి వుపన్యాసం

రంగాగారు "విషయజ్ఞానంతెలసి, కమ్యూనిస్టు పార్టీలోనుంచి బయటకువచ్చిన దేశభక్తుడంటూ" ఎరుకపరుస్తూ భూపతి కోటీశ్వరావుని తెర ఎక్కించారు. అతగాడు "కమ్యూనిస్టుపార్టీ చచ్చిపోయింది. ఇల్లాగే వుంచితే కుళ్ళి రోయి అంటువ్యాధిలా వ్యాపిస్తుంది. కాబట్టి శవాన్ని పాతిపెట్టాలి" అని ప్రారంభించారు. నాయకమ్మన్యులు విగ్రహాల్లాగా నోరుమూసికొని ప్లాటుఫారంపైవున్నారు.

ఈ సమయంలోడాక్టరు రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగారు "పంతులుగారూ! శ్రుతిమించిపోతూంది." అని అసహ్యంచుకొని సభలోనుంచి వెళ్ళిపోయారు.

ప్రజలనుండి కేకలు వచ్చాయి. ఒక కామ్రేడ్‌లేచి ఆ తిట్లు ఉపసంహరించుకోమని డిమాండుచేశాడు. 'శాంతి భద్రతలు' కోసం పిలిపించుకున్న పోలీసులు వున్నారుగా! వారు ఆకామ్రేడ్‌ను అరెస్టుచేశామని బయటకు తీసికెళ్లారు. సభ దీనితో ముగిసిపోయింది.

కల్చరల్ సభ

21 వ తేదీ ఉదయం విజ్ఞానసభలను కోలవెన్ను రామకోటీశ్వరరావుగారు ప్రారంభించారు. నవ్యసాహిత్య పరిషత్తులో తామిచ్చిన ఉపన్యాసాన్ని అపార్థం చేసుకొన్నారని వాపోయారు. ప్రజలకోసం, ప్రజల కర్తవ్యేలా వ్రాయాలవేవాళ్ళలో తానొకడనని చెప్పారు.

తరువాత అధ్యక్షులుగా కాశేశ్వరరావుగారు మాట్లాడారు. ఉపన్యాసంలో మార్క్స్-గాంధీజీలను పోల్చుతూ అవాకులు-చవాకులు మాట్లాడుతూ, తానేమో కొత్తసిద్ధాంతాలను సృష్టించుతున్నానని సంతృప్తిపడ్డారు. వీరి తెలివితేటలకు మచ్చు: "పెట్టుబడిదారీ విధానానికి రియాక్షన్ కమ్యూనిజమట. కమ్యూనిజం పెరిగి ఫాసిజం అయిందట" ఓ హతవిధీ! కాశేశ్వరరావుగారి నోట్లో చరిత్ర, విజ్ఞానం ఖూనీ అయిందని ఒకమాటలోచెబితే సరిపోతుందనుకుంటాను. పైగా చూడండి! ఈయన కరిణీకం లెక్కలు. రష్యాలో అభిప్రాయభేదమున్నంత మాత్రాన 60 లక్షల ప్రజలను చంపారట. ఎక్కడ వద్దుకొన్నాడో బాబు! అబద్ధాలకు అందెవేసిన చెయ్యి!!

తరువాత గొల్లపూడి సీతారామశాస్త్రిగారు నిర్మాణకార్యక్రమాన్ని గురించి చెప్పారు.

సాయంత్రం కల్చరల్ ప్రదర్శనం జరిగింది. పాటలు, నృత్యాలు అదో మోస్తరు. ప్రత్యేకతేమీలేదు. చిత్రవేషాలు అనే పేరుతో జోషి-మాక్స్వెల్ (మిగతా 10వ పేజీలో)

ఆంధ్రదేశంలో సంక్రాంతిపండుగ

ప్రజల్లో నూతనసాంప్రదాయాలు, నూతనచైతన్యం

సంక్రాంతొచ్చిందనుకుంటూ నెల గడ్డ వంగానే, బాలబాలికలేగాదు, రైతుకూలీ సోదరులేగాదు, యితరప్రజలేగాదు-యావన్మంది వివిధరకాలుగా తయారవడం అనూచానంగా వస్తున్న సాంప్రదాయమే. కాయకష్టం చేసే వారు వినోదాలతో కాలక్షేపంచేసే పండుగ అది. ఏగ్రామంలో, ఏ పాలెంలో, ఏ గూడెంలో చూచినా, పండుగ వారంరోజులున్నదనగానే పందెపు పుంజుల 'కొక్కొరోకో'ంలతోను, పందెగాళ్ళ అట్టహాసాలతోను ప్రతిధ్వనిస్తూ వుంటాయి. సంవత్సరానికంతకూ ప్రధానమైన పర్వదినమవడంచేత, శోభాయమానమైన దుస్తులతోను, నవగాయ పిండి వంటలతోను, ఆటపాటలతోను, మునిగి తేలుతూ, సంతోషాతిశయములతో బాలబాలికలు కుప్పిగంతులువేసే రోజది. వేరొకచోట చిత్రాలతో, జూదాలతో, కోడిపందెములతో, త్రాగుళ్ళతో, యెన్నోయితర దుర్వ్యసనాలతో తబ్బిబ్బయి, మైమరచి, వెర్రి ఆనందంతో విచ్చలవిడిగా విహరించే దివసమది.

అయితే, నిన్న మొన్నటి పరిస్థితులవి. నేడు ప్రజలభావాలు నూతనపరిణామం చెందుతున్నాయ్. అబాలగోపాలం దేశభక్తి వశంవదమౌతున్నారు. వారిని పరివేష్టించి యున్న దుర్భరదారిద్ర్యాన్ని, వికృష్టమైన అంటు జాడ్యాలను, అతిభయానకమైన కరువు మహమ్మారిని తిలకించారు. ఈ విషాదఘటనలు వారి హృదయాలను కలచివేసి, పిరుచేశాయి. వికృష్ట జీవితాన్ని వెళ్ళబోస్తున్న సోదరప్రజల స్థితిని బాగుచేయాలని సంకల్పించుకున్నారు. అజ్ఞానాంధకారంలో, మరంత వేదనాభరమనుభవిస్తున్న ప్రజానీకంలో దేశభక్త్యుత్సాహాన్ని ప్రకోపింపచేయ కృతసంకల్పులైనారు.

ఈ మహాసంక్రాంతినాడు ఆంధ్రావనిలో ప్రజలు తొక్కిన యీనూతనపోకడ, సాంప్రదాయాలపై యదార్థ్యాన్ని వెల్లడిచేస్తాయి.

కొన్నిమాసాలుగా విశాఖజిల్లా కరువు బాధితులకు సేవచేస్తున్న ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ వలంటీర్లు కాశీబుగ్గలో సంక్రాంతినాడు యింటింటికి తిరిగి, పండుగనాడుకూడా గంజి నీళ్ళకు నోచుకోని అన్నార్తులనిమిత్తం ధనం వసూలుచేశారు. పలాస గ్రామంలో జరిగిన ఉత్సవంలో 4000 మంది ప్రజలు పాల్గొన్నారు. కరువుకాటకాలను నివారించుటకై ఐక్యం కమ్మని దేశభక్తులిచ్చిన పిలుపు ప్రజల్లో భావోద్రేకం కలిగించింది. అప్పటికప్పుడే రు 25-9-0 లు వసూలయినాయి. సంక్రాంతి పర్వాన్ని అన్నార్తులైన మానవసేవకై గాక, యింకేవిధంగా సార్థకం గావించుకోగలరు?

భీమవరం తాలూకా, కొండెపాడు గ్రామ యువజన, బాల, బాలికా సంఘాలచే సంక్రాంతి వార్షికోత్సవ సందర్భంలో యేర్పాటుచేయబడ్డ చెడుగుడు, హైజంప్, లాంగ్ జంప్ వగైరా ఆటలకార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంలో జాతీయ నాయకుల చిత్రపటాల ఉత్సవం జరిగింది. శ్రీ పంతు వీరాస్వామిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో పోటీలలో నెగ్గిన యువకులకు బహుమతులు పంచిపెట్టబడ్డాయి. హిందూ - ముస్లిముల ఐక్యతను సూచిస్తూ విచిత్రవేషాలు కూడా ప్రదర్శించబడ్డాయి. పండిత విల్లూరులో శ్రీ ఇందుకూరి సత్యనారాయణరాజుగారిఅధ్యక్షతను జరిగిన సభకు 1000 మంది హాజరైనారు. బాల, యువజన సంఘాలను బలపరచి, వాటి ద్వారా ప్రజల్లో దేశభక్తిని రగుల్కొల్పాలని అధ్యక్షు ఉద్బోధించారు. సంక్రాంతి కార్యక్రమం, యువజనసంఘాల ఆవశ్యకత మొదలైన విషయాలను గురించి శ్రీ నండూరి రామారావుగారు ఉపన్యసించిన పిమ్మట 'ప్రతిమ' నాటకం ప్రదర్శించబడ్డది.

క్రిష్ణాజిల్లాలో యేపేటా యేదో ఒక కేంద్రంలో సంక్రాంతికి పోలీసులకు, జూదగాళ్ళకు మర్షణలు జరుగుతునే ఉండేవి. పండుగ మరుసటిదినం కూలీల యిండ్లలో రోదన ధ్వనుల కంటుండేదిగాదు. సంక్రాంతి సమీపిస్తుందంటే, నాటుగుర్రాళ్ళు యేరుకోవచ్చు గదా! అని పోలీసుజవాన్లు చంకలెగురవేస్తూ ఉండడం పరిపాటి. నిన్న మొన్నటివరకు పిజూదరులు, తాగుబోతులు, కోడిపందెగాళ్లు, వికటాట్టహాసాలతో వినోదాలనల్పిన కేళీరంగ స్థలాలు.

కాని ఈ సంవత్సరమో! పండుగ ముందుమంచే యువజనసంఘాలు సంక్రాంతి యొక్క నూతన సాంప్రదాయాన్ని గూర్చి ప్రజల పవిత్రకర్తవ్యమును గూర్చి ప్రచారం చేసినై. ఆటల పోటీలు, ఎడ్ల పందేలు 47 కేంద్రాల్లో యేర్పాటు చేయబడి, బహుళ ప్రచారం ద్వారా ప్రజలను కోడిపందెములకు హాజరుకాకుండా చేయగలిగినై. పారంపర్యంగా దుర్వ్యసనాలకు అలవాటుపడ్డ మన ప్రత్యాలను సన్మార్గంలోకి మార్చేటప్పటికి కృత్యాద్యవస్థ అయింది. ఒకప్పుడు భీభత్సం తాండవించే రంగస్థలం నేడు ఉత్తేజమై, ఉద్రూతలూగించే పాటలతోను, పచ్చ తోరణాలతోను, పతాకాలతోను నిండివున్నది. "త్రాగుడు మానాలి", "దురాచారాలు పిర్మూలంకావాలి" అనే నినాదాలు దిక్కులు పిక్కటిల్లజేసినై.

చుట్టలు వెలిగించుకుంటూ, చంకల్లో కోడిపుంజాలను పెట్టుకుని సరదాగా రంగస్థలం వైపు చేరుకుంటున్న పందెగాళ్ళు యువకుల వినాదాలు, ఉద్బోధలు ఆలకించి తమ సంకల్పంమంచి విరమించుకుని, వెనక్కి తరలిపోయారు. ఇది ఒక గ్రామంలోగాదు, ఒక పల్లెలోగాదు. అనేకచోట్ల జరిగిన ఘటన. నందిగామలో పందెగాళ్ళు తమ పుంజాలను యింటికి పంపి ఆటలపోటీలలో పాల్గొన్నారంటే, యువకుల ప్రచారం యెంత ప్రతిభావంతమైనదో, శక్తివంతమైనదో వేరేచెప్పాలా!

వల్లూరులో యేటిగట్టున జరిగిన ఎడ్లపందేలకు 4000 మంది ప్రజలు హాజరైనారు; ఫర్లాంగు దూరాన జూదమాడుతున్నవారు కూడా మానేసి, పోటీలలో పాల్గొన్నారు.

"సంక్రాంతికి చక్కని కార్యక్రమంతో పనిచేశారం"టూ కొండపల్లి మునసబుగారు ఆ గ్రామంలో పండుగ సందర్భంలో జరిగిన ఆటలపోటీలలో పాల్గొన్నవారికి, యువజన సంఘ సభ్యులకు తేనీటివిందిచ్చారు.

పోలుకొండలో కోడిపందేలు వేయదలచి మొనగాడనిపించుకున్న చిన్నమనేని సీతారామయ్యగారు స్వయంగా బుద్ధికతచెబుతూ ప్రజలచేత కోడిపందేలు మాన్పించారు.

సంవత్సరాలుగా గోగినేనివాలెం చింతల తోపు త్రాగుడు, జూదం, కోడిపందేలు, వికటనృత్యాలతో మాలిన్యం చేయబడుతూ వచ్చింది. ఎన్నో పండువంటి కుటుంబాలు దారిద్ర్యంపాలై, చితికిపోయినై. అలాంటి గ్రామాన్ని దురాచారాలనుండి కాపాడి, ప్రజలను ఆటపాటలద్వారా ఆకర్షించి సన్మార్గులుగా చేదామని యువజనసంఘం సంకల్పించింది. రాత్రింబవళ్ళు కష్టించి, కావలసిన ధనాన్ని పోగుచేసి, చుట్టుప్రక్కల 12 గ్రామాల్లో కరపత్రాలద్వారా, యితర విధాలా ప్రచారంచేశారు. పండుగనాడు స్త్రీ, పురుషులు, వృద్ధులు, విద్యావంతులు - యావన్మందీ తండోపతండాలుగా ఆటలపోటీలకు హాజరైనారు. ఆటలతోపాటు పశుప్రదర్శనం కూడా యేర్పాటు చేయబడ్డది. 40 మంది యువకులు ఆటలలో పాల్గొన్నారు. తాలూకా రైతుసంఘాధ్యక్షులు, రావి దుర్గాప్రసాదరావుగారి అధ్యక్షతను జరిగిన సభలో యువజన సంఘ సభ్యులు యువకుల కర్తవ్యాన్నిగూర్చి ఉపన్యసించారు. యువజనుల ప్రచారం ఫలితంగా గ్రామంలో చాలావరకు దురాచారాలు అరికట్టబడ్డవని చెప్పవచ్చు.

"బాబూ! మూకూడు నిలిపారు. లేకపోతే జూదాలతో, త్రాగుళ్ళతో మాకొంప గుండమై పోయేదే" అంటే కాతనపల్లిలో 70 సంవత్సరాల ముదుసలి మహదానందంతో చెప్పుకుంది. జూదరియైన ఆమె కుమారుడు సిగ్గు తెచ్చుకొని యింట్లోకి పోయాడు.

క్రిష్ణాజిల్లాలో తిరువూరు, వీరులపాడు, మైలవరం, ప్రొద్దుటూరు, కోలవెన్ను, తేలప్రోలు, ఉంగుటూరు, వెల్దిపాడు, ఆయనపూరు, కపిలేశ్వరపురం, కోడూరు, లింగాల, వానపాముల, గోపవరం, మంగళాపురం, కొత్తపల్లి, శీతనపల్లి, పోలుకొండ, వల్లూరు మొదలైన గ్రామాల్లోనేగాక, గన్నవరం, గుడివాడ, కైకలూరు, దివి, బెజవాడ, బందరు మొదలైన పట్టణాల్లో కూడా యువజనసంఘ యాజమాన్యమున వేలప్రజల సమక్షమున ఆటలపోటీలు, యెడ్ల పోటీలు, ఉత్సవాలు, సభలు, సమావేశాలు, పలువిధాలైన వైజ్ఞానికప్రదర్శనలు యేర్పాటు గావించబడ్డాయి. ఆయాగ్రామాల్లోగృహప్రాంగణాలను మహిళలు వివిధరకాలైన జాతీయ నినాదాలతో జిలిబిలిగా ముగ్గులతో అలంకరించి, గ్రామాలకెంతో శోభచేకూర్చారు.

గుంటూరుజిల్లా కేశవరప్పాడులో 14-1-45 న బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. చుట్టుపక్కల నాలుగైదు గ్రామాలనుండి రైతులు, కూలీలు, కోలాహలంగా సభకు విచ్చేశారు. గ్రామపంచాయితీ అధ్యక్షులైన శ్రీ కొసరాజు తిరుపతయ్యగారు అధ్యక్షత వహించారు. గద్దిపాటి సాంబశివరావుగారు, సంక్రాంతి పండుగకు నూతనత్వం ప్రవేశపెట్టినందుకు ఆనందం ప్రకటిస్తూ, నూతన సాంప్రదాయాలద్వారా సంక్రాంతి సందర్భంలో ప్రజల్లో దేశభక్తిని రేకెత్తించవచ్చునని ఉపన్యసించారు.

సంక్రాంతి పండుగనాడు ఉప్పుగుండూరు ప్రజలు దురాచారాలకుస్వస్తిచెప్పి, దేశభక్తిని రగుల్కొల్పే పాటలు, పద్యాలు, బుర్రకథలు, భజనలు, వాయిద్యాలు, నినాదాల ద్వారా నూతన పక్కిలో పండుగను పరమానందంతో జరుపుకున్నారు.

గూడూరులో 30సంవత్సరాలనుంచి తాలింఖానాలున్నా, పోరుల ప్రోత్సాహం లేక, అభివృద్ధి గాంచలేక పోయాయి. ఈనాడు సంక్రాంతి మూలంగా తాలింఖానాలను అభివృద్ధి చేసి, యువకులను ఉత్సాహవంతులుగా చేయుట కవకాశం కల్గింది. యువజనసంఘం తాలింఖానాలకు సంబంధించిన యువకులతో సంప్రదించి, సంక్రాంతి సందర్భంలో కర్రసాము, కత్తిసాము, ముష్టియుద్ధం, కుస్తీ, వగైరా ప్రదర్శనాలు యేర్పాటుచేశారు. ప్రదర్శనాలకు 2000కు పైగా ప్రజలు హాజరైనారు. ప్రదర్శనానంతరం జరిగిన సభల్లో ప్రముఖులు వ్యాయామం, ఆటలు, యువకుల కర్తవ్యం మొదలైన విషయాలనుగూర్చి ఉపన్యసించారు. ప్రదర్శనాల్లో పాల్గొన్న నిపుణులకు వెండిపతకాలు బహూకరించబడ్డాయి. మూలబడియున్న తాలింఖానాలు, పునరుద్ధరించ బడినందుకు, యువకులు తమ కౌశల్యాన్ని ప్రదర్శించుటకు అవకాశం గల్గినందుకు, ప్రజల్లో నూతనోత్సాహం బయల్దేరింది. సంక్రాంతికి తెచ్చిన నూతన సాంప్రదాయం వల్ల గదా యిది సాధ్యమయిందని యువకులను ప్రశంసించారు.

వెంకటగిరి తాలూకా మన్నూరులోకూడా గ్రామయువకులు పిన్న పెద్దలను కలుసుకుని కోడిపందేలను ఆపివేయించాలని చేసిన ప్రచారం పూర్తిగా ఫలించింది. గ్రామకరణం శ్రీ బద్దెవోలు కృష్ణారెడ్డిగారి అధ్యక్షతను జరిగిన ఆటల పోటీలలో 25 మంది యువకులు పాల్గొన్నారు. కోడిపందేలలో ఆరితేరి, అవి జరిగితీరాలనిపట్టుపట్టిన హేమాహేమీలు గూడా ఆటపాటలచే ఆకర్షించబడ్డారు.

ఇవిగాక వాసిలి, కంభంపాడు మొదలైన గ్రామాల్లో యువజనసంఘాల ఆధ్వర్యం క్రింద ఆటలపోటీలు, ఉత్సవాలు, సభలు, వైజ్ఞానికప్రదర్శనాలు జరిపి, తద్వారా ప్రజలను తాగుడునుంచి, కోడిపందేలనుంచి, జూదాలనుంచి విముఖులుగా చేశారు.

ఈవిధంగా ఆంధ్రభూమి యందు సంక్రాంతికి గ్రామజీవనంలో శక్తిసమన్వితమైన నూతనత్వం ఆరంభమైంది. నూతనచైతన్యం అవరించింది. నిస్తబ్ధత, నిర్వీర్యత, నిస్తేజత్వం ప్రజలనుండి దూరమవుతోంది. శతాబ్దాలుగా తమ సాంఘిక, రాజకీయ దాస్యానికి కారణభూతమైన దురాచారాలకు, దుర్వ్యసనాలకు కార్యశూన్యతకు నిస్సహాయతకు, అనైక్యతకు స్వస్తిచెప్పి, తమపవిత్రాదర్శాలను సాధించేనిమిత్తం ప్రజలు చైతన్యవంతులై కార్యరంగాని కురుకుతున్నారు.

ప్రజాశక్తి ప్రచురణలు

★

కమ్యూనిస్టు సర్క్యులర్లు -
- వ్యతిరేకుల పచ్చిఅబద్ధాలు

రచయిత:
కామ్రేడ్ సి. రాజేశ్వరరావు

సామ్రాజ్యవాదుల కుట్ర

రచయిత: కామ్రేడ్ జి. అధికారి

ప్రజాశక్తి చందావివరాలు

సంవత్సరం చందా	5—0—0
అర్ధసంవత్సరం చందా	2—8—0
మూడునెలలచందా	1—4—0

★ రైతులోకం

ఈనాముల ఆక్టు ప్యాసయింది

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి, నండూరి ప్రసాదరావుగారిలా వ్రాస్తున్నారు:—

రైతుల ఆందోళన ఫలించి ఎట్టకేలకు ఈనామ్సుఆక్టు గవర్నరు అంగీకారాన్ని పొందింది. ఇందలి ముఖ్యవిషయము లివి:-

1. ఒక గ్రామం ఈనాం గ్రామముగా మంజూరు అయివున్న సందర్భంలో, ఆ గ్రామ విస్తీర్ణంలో, మంజూరు అయినదాంట్లో చేరకుండా, ఆయా వృత్తులకోసముగానీ, ఇతర అమరక పద్ధతులకుగానీ, సాముదాయిక వుపయోగములకుగానీ, మంజూరు అయిన భూములు వున్నప్పటికిన్నీ, ఎస్టేటు క్రిందనే భావించవలసి వుంటుంది.

ఈసవరణ 1933 నవంబరు 1వ తేదీ నుండి అమలులో నున్నట్లే ఎంచబడుతూంది.

2. కాని ఇదివరకే పైసలా కాబడ్డకోర్టు డిక్రీలను ఈసవరణ బాధించదు.

3. ఈనాందార్లు కుదివరం హక్కును నిర్ధారణ చేసుకొనుటకై ఇదివరకు స్పెషల్ ట్రిబ్యునల్ ముందు వాదించుకొననిచో, అట్టి వారికొరకు మాత్రం ఒక సంవత్సరంపాటు తిరిగి స్పెషల్‌ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడుతుంది.

ఎటువంటిమైనరు ఈనాములున్నా ఈనాము గ్రామమును ఎస్టేటుగా పరిగణించుటకు వీలు లేకుండా ప్రథమంలో బిల్లు తయారుచేయబడ్డది. కాని రైతులందరు ఈనాము రైతుల కమిటీద్వారాచేసిన ఆందోళనవల్ల అక్కడ ఈవిధంగా అనుకూలంగా మార్చబడింది. కాబట్టి దావాలలోవున్న అగ్రహారం రైతులు ఈ ఆక్టు ప్యాసయిన విషయమును కోర్టుల దృష్టికితెచ్చి, ఇందలి సెక్షన్లప్రకారం వాదించగోర్తాను. క్రింది కోర్టులలో రైతులకు వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వబడ్డ సందర్భంలో వెంటనే పై కోర్టులకు అప్పీలు చేసుకోగోర్తాను.

ఈ ఆక్టువల్లఇటీవల హైకోర్టు తీర్పుల వల్ల రైతులకు పోయిన జిరాయితీ హక్కు తిరిగి లభిస్తుంది. కాని ఈ ఆక్టులో యింకనూ లోపములు లేకపోలేదు. ప్రత్యేక గ్రామాలు లేనట్టి శివారు గ్రామాలకు, కంద్రికలకు ఈ ఆక్టు వర్తించదు. కాబట్టి ఎస్టేట్సు లాండుఆక్టు సెక్షన్ 3 వివరణ 19 లో 'గ్రామం' అన్న పదానికి ఇచ్చిన వివరణలో శివారు గ్రామాలు, ప్రత్యేకగ్రామాలుగా ఎంచబడని కంద్రికలు కూడా చేరునట్లు సవరించమని కోరాలి.

ఈనాందార్లకు తమకు జిరాయితీహక్కు వున్నదని రుజువు చేసుకోటానికై తిరిగి అవకాశం కల్గజేయబడింది. లోగడనే కాంగ్రెసు మంత్రివర్గం ఒకపర్యాయం ఈ అవకాశాన్ని పెంచితే, తిరిగి ఈనాడు మరొకమారు పెంచబడింది. ఈనాందార్లు ఈ అవకాశాన్ని తమకులేని హక్కులను రుజువుపర్చుటకై తంటాలు పడుతారు. అమాయకులగు రైతులు తేలికగా మోసపోవడానికి అవకాశం వుంది. కాబట్టి ఈనాం రైతులకు ఇందువిషయమై తగు సలహా, సహాయములను అందించుటకు ఒక కమిటీని ఏర్పాటు చేయవలసి వుంటుంది. ఇందుకై ది 18-2-45 న బెజవాడలో ఈనాం రైతులసమావేశం జరుపబోవుచున్నాము. రైతులున్నూ, రైతు శ్రేయోదాయకులున్నూ ఇందుకు హాజరు కాగోరుచున్నాను.

ఈ ఆందోళన సందర్భంలో రైతులకు సహాయపడ్డ లాయర్లకూ, ఇతరులకూ, కృతజ్ఞతను తెలియజేస్తూ, ఇకముందు కూడా ఇట్టి సానుభూతినే చూపుతూ వుండగలందులకు కోరుచున్నాను.

●

పుగాకు బారన్లకు కిరసనాయిలు సప్లయిచేయాలి

గన్నవరం తాలూకాలో, 12 గ్రామాల్లో 87 వర్జీనియా పుగాకు బారన్లున్నాయి. ప్రతి సంవత్సరం పుగాకు క్యూరింగుసీజను జనవరి 15 నుంచి మార్చినెలాఖరువరకు సాగుతుంది. ఈ మూడుమాసాలపొడుగునా వందలకొలది రైతులు, కూలీలు రాత్రింబవళ్ళు పని చేస్తూంటారు. పుగాకు బారన్లలోకి చేర్చేవారు చేరుస్తూంటే, ఫైర్‌మన్ బొగ్గువేస్తూంటే, వేరొకవంక డ్రైవరు అహోరాత్రాలు కంటి మీద కునుకులేకుండా, టెంపరేచరులో ఒడిదుడుకులులేకుండా నక్కకావలి కాస్తుంటాడు. ఇంత ఆయాసపడ్డా, మొదటిరకం సరుకు దిగుతుందా అంటే, అది బ్రహ్మప్రళయమైనపనే. మొత్తం 6 రకాలుగా పుగాకు తయారవుతుంది బారన్లలో. ఒకటి, రెండు క్వాలిటీల సరుకుతయారయితేనేతప్ప, ఖర్చులుపోను రైతుకు స్వల్పంగానైనా లాభముండదు. లేక ఏ అడవారకమో దిగితే, సున్నాకుసున్న, హళ్లికిహళ్లే.

దీనికి తగినట్లుగా గత రెండుసంవత్సరాలుగా కిరసనాయిలు కరువువచ్చి, రాత్రిళ్ల బారనుకాపలా కాయడం నానాకష్టమయింది. పెట్రోమాక్సులైట్లు లేకపోతేమాత్రం టెంపరేచరు పరీక్షించడం దుర్లభం. తాలూకా రైతు సంఘం, జిల్లా, డిప్యూటీ కలెక్టర్లవద్దకు రాయబారాలు జరిపి కేవలం 182 గ్యాలన్లు చా. పర్మిట్లు సంపాదించింది. అది తెలుపు. యెరుపు మిశ్రమైననూనె. పెట్రోమాక్సు లైట్లకు నిరుపయోగమైన సరుకు.

తెలుపునూనె లభించక రైతులు ఒకవంక యిబ్బంది పడుతుంటే, దురాశాపరులైన దొంగ వ్యాపారులు బ్లాక్ మార్కెటులో విపరీతధరలకు తెలుపునూనె అమ్మకం సాగిస్తున్నారు.

రైతుసంఘంతెలుపునూనెకొరకులెక్కలు తయారుచేసి, యెంత అవసరమున్నదీ అధికార్లకు తెలియచేసి, సక్రమాందోళన చేస్తూ ఉన్నది. అయినా అధికార్లలో యింత వరకు చలనంలేదు. తెలుపునూనె పర్మిట్లు మంజూరయ్యేవరికి క్యూరింగుసీజను కాస్తా మిగిలిపోయేటట్టున్నది. అలా సంభవించే యెడల రైతులకు కలిగేనష్టం వేలమొత్తంలో ఉంటుంది. ఈ విషయమంతా గుర్తించి నూజివీడు డిప్యూటీకలెక్టరుగారు తెల్లకిరసనాయిలు పర్మిట్లు తక్షణం యిప్పించాలి.

కంచుకాగడా

●

జనవరి 17వ తేదీ. నందిగామతాలూకా కంచకచర్ల గ్రామంలో కాశేశ్వరరావు, రంగాగార్ల సభ జరిపారు. అందులో విశేషంలేదు.

రాత్రి భోజనానికి కాశేశ్వరరావు, ఎర్నేని సుబ్రహ్మణ్యంగార్లు డాక్టరు సుబ్బారావుగారి యింట్లో మకాం. కాశేశ్వరరావుగారు తారక మంత్రం జపిచుతున్నారు. ఎర్నేనివారు ఊకొడుతున్నారు.

"ఏమని!" రేపు బందరు కాన్ఫరెన్సుకు పస్తాలాన్ అయిన ఉపన్యాసం తయారు చేశానోయ్. దీనితో స్టూడెంటు మూవ్‌మెంటులో ఒక కొత్తటర్న్ వచ్చెయ్యాలోయ్. కమ్యూనిస్టులకు ఉద్వాసనమన్న మాటేనోయ్.

సుబ్రహ్మణ్యంగారు "ఏమిటండదీ!"

కాశేశ్వరరావు:-"ఇపుడు చెప్పనోయ్! చూస్తావుగా! రంగాను మనం వెంటబెట్టుకు తిరగడం, గుంటూరుజిల్లావాళ్ళ కిష్టంలేదోయ్. మనంమాత్రం కలుపుకునే వెళ్తుండాలి. ఈ తాలూకాలో ఒక కమ్యూనిస్టుకూడా లేకుండా పోయేదాకా ఇక్కడే తిష్టవేయాలను కున్నాను. బెజవాడలో కమ్యూనిస్టు ఆఫీసులన్నీ లేకుండా ఎత్తేసుకెళ్ళేటట్టు చెయ్యాలోయ్. కమ్యూనిస్టు పురుగు లేకుండా చేయాలి."

ఇదంతా ప్రక్కనే యింట్లోవున్న కామ్రేడ్సుకు వినిపించింది. కామ్రేడ్సు వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ రాజగోపాలరావులు వెంటనే వెళ్ళి కాశేశ్వరరావుగార్ని పలుకరించారు. ఏమీ ఎరుగనట్లుగా మంతనాలాడాలని కాశేశ్వరరావుగారు ప్రయత్నించారు. కాని మనవాళ్ళు అవకాశమివ్వలా. కమ్యూనిస్టులను రూపుమాపాలని కలలు కనడంవల్ల ప్రయోజనం లేదని హెచ్చరించారు. ప్రజాసేవచేయడంవల్ల మేము బలపడ్డాం. అందరం కలసిపని చేస్తే యింకెంతో ప్రజాసేవ చేయగలుగుతామన్నారు. "హిట్లరులాంటివాడు లక్షలసైన్యముతో కమ్యూనిజాన్ని నాశనం జేయాలని కాలుదువ్వాడు. వాడి గతి ఏమయిందీ! ఆలోచించండి" అని వచ్చేశారు.

నిజమే! సామెతలేదూ?

తనకు లేదని ఏడ్చేవాడికి ఒక కన్ను పోయిందట! ఇతరులకు వుందని ఏడ్చేవాడికి రెండుకళ్లూ పోయాయట.

• • •

కాశేశ్వరరావుగారి పని శ్రుతిమించి రాగాన పడింది. బందరు సభలో ఆయన మాటలు చూడండి! ప్రభుత్వం కాంగ్రెసును నిషేధించింది. కాబట్టి వర్కింగ్‌కమిటీ సభ్యులకెట్టి అధికారం లేదట. సరోజనీదేవి కేమీ పెత్తనం లేదట. కొడుకులు కమ్యూనిస్టులవడంవల్ల సరోజనీదేవి, డాక్టర్ మహమ్మద్‌లు కమ్యూనిస్టులఎడ అభిమానం వహించారట.

ఇదేమి విమర్శన! తనకెవరూ లేరు కాబట్టి హృదయంలో మంటా యిది!

ఇంకో చిత్రం చూడండి! చనిపోయిన మార్క్సును అనుసరించడమెందుకు! బ్రతికున్న గాంధీజీనే అనుసరించుదాము అంటున్నారు కాశేశ్వరరావు పంతులుగారు.

ఇంక వారుచెప్పే గాంధీజీ శిష్యత్వం ఎలా వుందో చూడండి! ఉపనిషత్తులనాటి కాలం మరలరావాలట. బ్రాహ్మణ నాగరికతకావాలట.

మార్క్సువాదం వద్దంటూ యీయనకోరేదేమిటి? ఉపనిషత్తులనాటికి వెనక్కి నడుద్దామంటున్నారు. ప్రజాసామాన్యమంతటిని అంధకారంలోవుంచి కొలదిమంది పురోహితవర్గం మంత్రాలు చెబుతూ పెత్తనం చేసిన కాలం తిరిగి రావాలని కోరుకుంటున్నారు.

ఇది నాగరికతో, అనాగరికతో ప్రజలందరికీ తెలుసు. మోసపోయే వాళ్ళెవరూ లేరు నేడు. వీరేశలింగంగారి నాటినుంచీ ఆంధ్రజాతి వికాసం పెంపొందుతూంది. ఒక కులం మరో కులంపైన, ప్రజలపైన పెత్తనంచేసే రోజులు పోయాయి. కులాధిక్యతలు నశించుతూ, క్రమంగా ఐక్యజాతిగా అభ్యుదయం పొందుతున్నారు ఆంధ్రప్రజలు. నేడు కాశేశ్వరరావుగారు నెత్తిననోరు పెట్టుకుని అరచినా, గతించిపోయిన ఉపనిషత్తులకాలం తిరిగి రాదు! ప్రజలు సహించనూ సహించరు.

• • •

రంగా, కాశేశ్వరరావుగార్లు భూపతి కోటేశ్వరరావును ప్లాట్‌ఫారం ఎక్కించి కమ్యూనిస్టుపార్టీని తిట్టించారు. వాడితోపాటు కామ్రేడ్ పీచానికి పాల్పడతామని వీరికి తెలియదా? వాడిదేంపోయింది! పరువా—ప్రతిష్టా?

"అ. బండబూతులాడు పరమనీచుండెన్న
దండివారిమేల్మి తానెరుగునె
చందనంబుఘనత పందియేమెరుగును
విశ్వదాభిరామ వినురవేమ."

• • •

ఇలా తిట్టే ఒక గుడివాడ రౌడి ది 21 వ తేదీ రాత్రి వీధిలో ఎవరో తన్నారట. కాశేశ్వరరావుగారి శిష్యులు పోలీసు స్టేషను చుట్టూ తిరిగారు. తెల్లవారుఝామున 5 గంటలకు కమ్యూనిస్టుపార్టీ, విద్యార్థిసంఘ ఆఫీసులపై పోలీసులు దాడిచేశారు. అచట నరున్న 34 మందిని అరెస్టుచేసి పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళారు. కర్రపుల్లకు నెత్తురుపూసి కేసు పెట్టించాలని ప్రయత్నించారు. కాని దెబ్బలు తగిలినవన్నవాడి ఒంటిమీద గాయాలేమీలేవు. డాక్టరు చీవాట్లుపెట్టి సర్టిఫికేటివ్వ నిరాకరించారు. ఇంక ఏదో న్యూసెన్సు కేసు పెట్టాలని ప్రయత్నించుతున్నారు పోలీసులు.

సభజరిగాక కాశేశ్వరరావుగారు కాంగ్రెసు అభిమాని అయిన ఒక లాయరుగారింటికి వెళ్ళారు. సభలో తిట్లు, తగవులు సంగతి విని ఆయన "పంతులుగారూ! పెద్దలు మీరుండి యిలా చేయడం బాగులేదు" అని కాశేశ్వరరావుగార్ని మందలించారు.

కాశేశ్వరరావుగారూ, మీ జాతీయత ఏమయింది? పసలకు పోలీసు లరక్షణా? ఖర్మకాలితే, కేసులుపెట్టించడానికి పోలీసు స్టేషన్లుచుట్టూ ప్రదక్షిణాలా? కమ్యూనిస్టు వ్యతిరేకత ఎక్కడికి దారితీస్తుందో ఇపుడైనా గ్రహించండి. పాపం క్షమించుగాక!

కాంగ్రెసు నాయకుల[...] [...]ను విడుదలచేయాలి!

ప్రతిష్టంభనా పరిష్కారానికి క[...] [...]ాంగ్రెస్-లీగులు ఐక్యంకావాలని
కార్మికులు క[...] [...]ోరుతున్నారు

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాం[...] [...]ంగ్రెస్ మహాసభ చారిత్రక సమావేశం

(మా వి[...] [...]లేఖరి)



కామ్రేడ్ కుర్బాన్, మహాసభాధ్యక్షులు ప్రక్కన కామ్రేడ్ పి. రామమూర్తి

"రాజకీయ భావనలలో విభేదాలు వున్నప్పటికి, యేకగ్రీవంగా రాజకీయ తీర్మానంచేసి ట్రేడుయూనియన్‌కాంగ్రెసు యితరులకు మార్గదర్శక మయింది. మిమ్ములను నేను అభినందించుచున్నాను. మీలో చీలికలు గలుగచేయు విచ్ఛిన్నకుల ప్రయత్నాలను సాగనివ్వకండి. కార్మిక వర్గ ఆశయాలు, ఆదర్శాలు అంతర్జాతీయంగాకూడా ఒకటే.

కార్మికుడు పరిపూర్ణ వికాసంపొంది, సమాజిక జీవితంలో తనపాత్రను నెరవేర్చుటకు పూర్తి అధికారం వుంది. ఐక్యకార్మికోద్యమం యెవరి దయాధర్మం కోసం యెదురుచూడ నవసరం లేదు. మీబాధ్యతను మీరు నెరవేర్చండి. జాతికి మీరు జీవగర్ర. అఖిలభారత జాతీయ కాంగ్రెస్‌పక్షాన మీహక్కులను కాంగ్రెస్ కాపాడుతుందని నేను హామీ ఇస్తున్నాను"

అని శ్రీమతి సరోజినీనాయుడు 21వ ట్రేడుయూనియన్ కాంగ్రెసు మహాసభ సందర్భంలో జరిగిన బహిరంగ సమావేశమందు మహాసభ వేదిక పైనుండి వుద్ఘాటించింది. ఈ మహాసభ పెరంబూరులో జనవరి 21వ తేదీన జరిగింది. సమావేశానికి హాజరైన ప్రజలు "హిందూ" పత్రిక అంచన ప్రకారం సుమారు 50 వేలు. ట్రేడుయూనియన్ కాంగ్రెసు ప్రథమ సమావేశమునకు అధ్యక్షస్థానము అలంకరించిన, కీర్తిశేషులైన లాలా లజపతిరాయి, గతసంవత్సరం అధ్యక్షులుగావున్న డాంగె, గార్ల ఛాయాపటములతో వేదిక అలంకరించబడింది. కామ్రేడ్ కుర్బాన్ అధ్యక్షత వహించారు. బి. టి. రణదేవ్ (భారతకమ్యూనిస్టుపార్టీ నాయకుడు) కార్మిక కర్షకనాయకులు బంకిం ముఖర్జీ, బొంబే కార్మికోద్యమ నిర్మాతలలో నొకరగు మిరాజ్‌కర్, వి. వి. గిరి, కాళప్ప, రామమూర్తిగార్లు వేదికపై ఆసీనులయ్యారు. ఐక్య ట్రేడుయూనియన్ కాంగ్రెసు చిహ్నమగు యెర్రజండా సభలో అన్నిమూలల యెగురుతున్నది. వాలంటీర్లు బాధ్యతతో సమావేశములో ప్రజా అవసరాలను తీర్చుచూ సభను అలంకరించారు.

జనవరి 21వ తేదీ చారిత్రాత్మక దినము. ఆరోజునే కార్మికుల ఆశాజ్యోతి సోషలిస్టు సమాజ నిర్మాత కామ్రేడ్ లెనిన్ అస్తమించాడు. ప్రపంచ ఖ్యాతిగాంచిన యీ మహాశయుని స్మరించుచు, కామ్రేడ్ లాహిరి వుపన్యాసం ప్రారంభించాడు. కామ్రేడు రామమూర్తి తర్జుమా ప్రారంభించాడు. వెంటనే కొంతమంది రాయిస్టులు గలాటా ప్రారంభించారు. రామమూర్తి తర్జుమా కూడదన్నారు. వీరి గలాటా అధికమౌతున్నకొద్దీ సభాసదులు వుద్రేకులై యీ గలాటా ముఠాను బయటికి నెట్టివేయాలని పట్టుబట్టారు.

ఈఅల్లరిగ్యాంగుబలమెంతో రామమూర్తికి పూర్తిగా తెలుసు. మెజారిటీ అభిప్రాయాన్ని తెలుసుకోవాలని సవాలుచేశాడు. అధ్యక్షులు "మీకు రామమూర్తితర్జుమా కావాలా?" అనగానే సభ ప్రదేశమంతా చేతులు మొలిచినట్లయింది. 'వ్యతిరేకులెవరు?' అని అడిగారు అధ్యక్షులు. ధైర్యంచేసి చేతులు యెత్తారు రాయిస్టులు. అధ్యక్షులు 10 మంది అని లెక్క పెట్టారు. పాపం మళ్ళీ పెదవి కదపలేదు. సభ నిశ్శబ్దంగా సాగింది.

మహాసభ ప్రారంభం

21వ తేదీన అఖిలభారత కార్మిక మహాసభ సమావేశమయింది. అధ్యక్షత వహించిన కామ్రేడ్ డాంగే రానందున కామ్రేడ్ కుర్బాన్ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. వీరు ఖిలాఫత్ వుద్యమంలో పాల్గొన్నారు. 38 యేండ్ల వయస్సు. సోవియట్ యూనియన్‌లో సంచారంచేసి వచ్చారు.

ఆల్ ఇండియా ట్రేడు యూనియన్ కాంగ్రెసు జిందాబాద్, జోషి జిందాబాద్, డాంగె జిందాబాద్ అను నినాదాలతో సభ ప్రారంభమయింది. 10 వేలమంది హాజరైనారు. చక్రయచెట్టియారుగారు తమఆహ్వాన సంఘోపన్యాసమును చదువ ప్రారంభించిరి.

ఈ సమావేశం కార్మికోద్యమం యొక్క భవిష్యత్తును నిర్ణయించుటలోనేకాక జాతీయోద్యమ చరిత్రలో కూడ అత్యంత ప్రాముఖ్యమైన ఘటనగా పరిణమించ పోతున్నది. ఈ సందిగ్ధ పరిస్థితులలో కార్మికులు మెలకువగా వుండాలి. కార్మికులు యితరులదయాదాక్షిణ్యముమీద ఆధారపడే రోజులు పోయినాయి. స్వాతంత్ర్యోద్యమంలో కార్మికులు ఒక భాగం. కాని కార్మికవర్గం యెవరి పెత్తనం క్రిందావుండదు. స్వతంత్ర రాజకీయ శక్తిగా అభివృద్ధిచెందుతుంది. మానవ సంఘంలో హెచ్చుతగ్గులను సృష్టించిన పెట్టుబడిదారీ విధానాన్ని రూపుమాపుతేనే గాని కార్మికవర్గానికి ఆశాజ్యోతి కలుగనేరదు. చీలికలు లేకుండా ఐక్యతతో మన కర్తవ్యాన్ని నెరవేర్చాలి.

ధైర్యం చిక్కబట్టి, ఆశాజ్యోతి వెలిగించి, సంధ్యదీపికలోనే మన ఆశయసిద్ధికై ముందుకు సాగిపోవాలి.

అధ్యక్షోపన్యాసం

తరువాత కామ్రేడ్ కుర్బాన్ తన అధ్యక్షోపన్యాసం యిచ్చాడు. అధ్యక్షోపన్యాసాన్ని గూర్చి ముచ్చటించుచూ కామ్రేడ్ జోషి తక్కువ వ్యవధిలో యింత చక్కటి వుపన్యాసం తయారు చేసినందుకు కామ్రేడు కుర్బాన్‌ను అభినందించారు.

కామ్రేడ్ కుర్బాన్ తన అధ్యక్షోపన్యాసంలో మద్రాసు బట్టలమిల్లు కార్మికుల వీరోచిత పోరాటాలు సలిపి అసువులు బాసిన కార్మికవీరులను స్మరించాడు. కార్మికోద్యమ చరిత్రలో గణుతికెక్కిన సమావేశం. సభ్యత్వం 5 లక్షలు దాటుటయే కాక, కార్మికోద్యమ ప్రవాహం మూలమూలలకు కూడ చొచ్చుకొని పోయింది. పెద్ద పరిశ్రమల దగ్గరనుంచి అత్యంత స్వల్పమైన పరిశ్రమలలో పనిచేసే కార్మికులుకూడా సంఘటిత పరచబడ్డారు. యస్. ఐ. రైల్వే యూనియన్ని ప్రత్యేకంగా యిక్కడ వుదహరించాలి. దాని సభ్యత్వం నూటికి 70 వంతులు పెరిగి పోయింది.

గత నాగపూరు సమావేశం పూర్తిఅయిన తరువాతనుంచి కార్మికుల పరిస్థితులు మరింత అధ్వాన్నమవుతున్నాయి. ధరలు నక్షత్రాలను తాకుతున్నాయి. కార్మికుల జీతాలుమాత్రం పెరుగుటలేదు. కొన్ని పరిశ్రమలలో నెలకు 9 రూపాయలు జీతాలు యివ్వటంకూడ కద్దు. మన యోగక్షేమం యోచించక నిరంకుశప్రభుత్వము యుద్ధభారమంతా మనపై వేస్తున్నది.

బొగ్గుగనుల యజమానుల స్వలాభాపేక్షయే, బొగ్గుకొరతకుకారణం. బొగ్గుఉత్పత్తి



శ్రీమతి సరోజినీదేవి

ప్రజా అవసరాలకైననూ సరిపోవుటలేదు. బాధ్యతలేని యీప్రభుత్వం స్త్రీలను కటిక చీకటిలో గనులలో పనిచేయుటకు సంకల్పించింది. ఇంత దౌర్భాగ్య విధానం మరి ఎక్కడా కనపడదు. ఈవిధానానికి లక్షలాది కార్మికులు ఆహుతి అయినారు.

కార్మికవర్గం చేతులుముడుచుకుని కూర్చోదు

ఇటువంటి దుర్భరపరిస్థితులకు పాలైనప్పటికీ, మనస్థానాలలో పలబడి పోవాదామంటే. కేవలం మనప్రజల కష్టాలను మనం దృష్టిలో పెట్టుకోబట్టే. అన్నమో రామచంద్రా అని అల్లాడుతున్న పీడితప్రజల కష్టపరంపరలను ఎక్కువచేయుట మనం సహించం. కాని యిది మన బలహీనతగా ప్రభుత్వం భావించేటట్లయితే, ప్రభుత్వం చాలా పొరపాటు బడుతున్నదని ఘంటాపథంగా చెప్పుతున్నాము. కార్మికులు యెంత దుర్భరపరిస్థితు లనుభవించుతున్నా ప్రభుత్వం మిన్నకుంటున్నది. జీతాలు యెక్కువచేసే విషయం తలపెట్టనే పెట్టదు. 1939-43 మధ్య పెట్టుబడిదారుల సంపాదనలు నూటికి 900 రెట్లుకూడ అధికమైనాయి. కార్మికులకు, యజమానులకు మధ్య వివాదాలు చెలరేగినప్పుడుకూడ ప్రభుత్వం వుదాసీనత వహించుతున్నది. ప్రభుత్వం సమ్మెల నిషేధించింది. మరియొకప్రక్క సమ్మెలు జరిగితే ఆర్డినెన్సు కోర్టును నియమించుతానని ప్రకటించింది. అంటే ఒకవిధంగా సమ్మెలను ప్రోత్సహించుచున్నదన్నమాట. ప్రభుత్వం నిప్పుతో చెలగాటలాడుతున్నదనిగ్రహించాలి. 5లక్షల సభ్యత్వంకల్గిన ట్రేడుయూనియన్‌కాంగ్రెసు చేతులుముడుచుకొని మూలకూర్చొనదని ప్రభుత్వం గ్రహించాలి. కార్మికవర్గం, యెన్ని కష్టాలను యెదుర్కొనవలసివచ్చినా వెనుకంజవేయక గౌరవప్రదమైన జీవనోపాదికి తగు జీతాలను సంపాదించి తీరుతుంది.

కాంగ్రెసునాయకుల విడుదలకొరకు ప్రతిష్టంభనఅంతమొందించిసమాజిక జీవితం పునరుద్ధరించడానికి పాటుపడుతుందని అన్నిరాజకీయపార్టీలవారు కార్మికవర్గం అంగీకరించుతారు. కాని, స్వార్థపరులైన సామ్రాజ్యవాదులు నాయకులనువిడుదలచేయుటకునిరాకరించుతున్నారు. కాంగ్రెసు - లీగులను ఐక్యపరచలేక పోవుటవల్లనే మనం జాతీయ ప్రభుత్వం గుంజుకోలేక పోతున్నాము.

చాలామంది యుద్ధానంతర ప్లానులువేస్తున్నారు. కాని లాభాలకై వుత్పత్తి జరుగు ప్రస్తుతవిధానం అంతరించి, సోషలిస్టువిధానంలోనే సరియైన ప్లానింగు జరుగుతుంది. జాతీయప్రభుత్వం లేకుండా సామ్రాజ్యవాద ప్రభుత్వంప్లానులు వేయుట చాలా హాస్యాస్పదం. రాయల్‌కమీషన్ సూచనలను అమలు జరిగించలేని యీ ప్రభుత్వం భారతదేశ సమస్యలను పరిష్కరించి కార్మికవర్గ బాగోగులకై ప్లానులు వేస్తుందంటే ఎవరు విశ్వసించుతారు?

తరువాత యెర్రసైన్యపు వీరోచిత కృత్యాలను అభినందించుచూ తమ ఉపన్యాసం ముగించాడు.

కార్యదర్శి రిపోర్టు

జేజేధ్వనులు పూర్తికాగానే కామ్రేడ్ యన్. యం. జోషి తనరిపోర్టు చదివారు. ఈ సంవత్సరమంతా జరిగిన కార్మికలాభ[...] సంవత్సరంకంటె [...] దేశవ్యాపిత వుద్యమ[...] దని తెలియచేశాడు.

తరువాత సిక[...] కాంగ్రెస్ తరఫున హా[...] మాట్లాడాడు. 'విలో[...] ములో చీలికలున్నా[...] ఐక్య కార్మికవుద్యమ[...] హాన్ని కలుగచేసి[...] పాఠాలను తమదేశం[...] తెలియచేశాడు.

ఈ సమావేశము[...] ప్రతినిధులు హాజరై[...] నాయకులగు వి. ను[...] కనేపయే, పరమూ[...] యన్. యం. జోషి[...] గార్లు బి. టి. రణదే[...] మొదలగు కమ్యూ[...] ముఖర్జి, కొగ్గెకర[...] గ్రెసుసోషలిస్టు[...] న్నాయి. కేవలంకార్మి[...] శ్రామిక సమస్యలే [...] కూడా పరిష్కరించ[...] కార్మికోద్యమఆశయ[...] గల అన్యోన్యతను [...] టంలో కాంగ్రెసుకు [...] నిలుస్తుందని ఈసమ[...] ద్యమం కాంగ్రెసుకు[...] స్తుల బూటకప్రచార[...] డిచేసింది. ఎన్ని[...] ఏకగ్రీవంగా తీర్మాని[...] సూచకము.

ఈ 21వ మహా[...]



ఎడమనుంచి కుడికి: వి. వి. గిరి[...]

[...]ంతటిని పరిశీలించి, గత [...]భ్యత్వం పెరిగినదని, [...]ంగా అభివృద్ధి చెందిన

[...]ను ట్రేడుయూనియన్ [...]జరైనసౌహార్ద ప్రతినిధి [...]మలో కార్మిక ఉద్యమ [...]మని. భారత దేశములోని [...] తమకు చాలా వుత్సా[...]దని యిక్కడనేర్చిన [...]లో ప్రచారం చేస్తానని

[...]సుమారు 1000 మంది [...]రు. సుప్రసిద్ధకాంగ్రెస్ [...]రి, కాళప్పగార్లు, కార్మి[...]కై గాకొని పనిచేస్తున్న [...]మృణాళకాంత బోసు [...], బంకిమ్, లాహిరి, [...]స్టునాయకులు, వి. కె. [...] మొదలగు కాం[...]గ్రెస్‌పార్టీ ముఠాలు పాల్గొ[...]లకుసంబంధించినపారి[...]క, జాతీయసమస్యలను [...]లకు పూనుకొన్నారు. [...]లకు జాతీయాశయాలకు [...]వెల్లడిచేసి, జాతీయపోరా[...] అండగా కార్మికవర్గం [...]వేశం చాటింది. కార్మికో[...] వ్యతిరేకం అనే రాయి[...] వచ్చిఅబద్ధం అని వెల్ల[...]భిప్రాయభేదాలు వున్నా[...]చుట యెంతయూ శుభ

[...]సభ శ్రీమతి సరోజినీ నాయుడుగారిలాంటి కాంగ్రెసువాదుల మన్ననలను చూరగొన్నదంటే. ట్రేడుయూనియన్ కాంగ్రెసులోని గ్రూపులమధ్యవున్న అభిప్రాయభేదాలకు తావివ్వక, సుహృద్భావంతో ఒకరి దృక్పథాన్ని మరియొకరు తెలుసుకొని రాజకీయ సమస్యలపట్ల యేకీభావము కుదురుటయే కారణం.

విచ్ఛిన్నకుల ప్రయత్నాలు

సమావేశ ప్రారంభ గడియలలో వివిధ గ్రూపులమధ్యవున్న అభిప్రాయ భేదాలు ఐక్య కార్మికోద్యమానికై కృషిచేయుచున్న వారిని కలవరపరచినయి. కాంగ్రెసుపేరిట కొంతమంది పాటిల్‌లాంటి కాంగ్రెసువాదులు పోటీసంఘాలు నెలకొల్పుటకు తలపెట్టి కార్మికోద్యమ విచ్ఛిన్నతకు బీజాలు వెదజల్లుతున్నారు. ఇది సాకుగా తీసుకొని కాంగెసు సోషలిస్టులముఠా విచ్ఛిన్న కార్యక్రమాన్ని కొనసాగించుటకు అవకాశం లభించినదిగదా యని, చంకలెగురవేయుచున్నారు. కార్మికోద్యమాభివృద్ధియే ఆశయముగా గైకొని, దాని అభివృద్ధికి కలసివచ్చువారందరితోను చేతులుకలిపి, పనిచేయుటకు సంసిద్ధులుగా వున్న సహృదయులు కార్మికోద్యమమును విచ్ఛిన్నప్రయత్నాలనుండి రక్షించవలసి వుంది.

తీర్మానాలు

జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. దీనిలో కమ్యూనిస్టులు, కాంగ్రెసువారు, కాంగ్రెసు సోషలిస్టులు, ఫార్వర్డుబ్లాకు, ఏ పార్టీకి చెందనివారు వున్నారు. వీరిలో కమ్యూనిస్టులు అధికసంఖ్యాకులు.

కార్యనివేదికపై చర్చ పూర్తి అయినతరువాత కమ్యూనిస్టు గ్రూపు కాంగ్రెసునాయకుల విడుదల కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టింది. తీర్మాన సారాంశమిది. నెహ్రూ ఆజాద్ మొదలైన కాంగ్రెసు నాయకులను నిర్బంధములో వుంచినందుకు అసమ్మతి వెలిబుచ్చుచు వారిని వెంటనే విడుదలచేయాలని వీరి విడుదల జరిగితే కాంగ్రెసు లీగుల మధ్య ఐక్యతకై పునఃప్రయత్నములు జరిగి, ప్రతిష్టంభన పరిష్కారమవుతుంది. కాని యీ తీర్మానం వ్యతిరేకించబడినది. బి. కె. ముఖర్జి కమ్యూనిస్టుల వ్యతిరేక ముఠాకు నాయకత్వం వహించాడు. ఇది కాంగ్రెస్ సోషలిస్టుముఠా సహజ ధోరణి. ఈయన ధోరణి యెవరికీ ఆశ్చర్యం కలిగించలేదు.

కాని, వి. వి. గిరి యీ తీర్మానానికిఅభ్యంతరం తెలియజేస్తూ డెటిన్యూ లెవ్వరూ యీ తీర్మానం చెయ్యాలని కోరటం లేదనేటప్పటికి సభ్యులంతా నివ్వెరపోయినారు. యన్. యం. జోషి. కొంతమందిని తృప్తి పరచుటకు మేం తీర్మానాలు చెయ్యమని యెత్తిపొడిచాడు. ఈ తీర్మానంపై చర్చించి, వివిధ గ్రూపు నాయకులు సమావేశమై అందరికీ అంగీకారమైన తీర్మానం చేశారు. ఈతీర్మానంలో బేషరతుగా కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యులను విడుదల చేయాలని కోరబడింది. కాంగ్రెసు - లీగు ఐక్యత ప్రయత్నాల విషయము పేర్కొనబడలేదు. చిమూరు, అస్తి ఖైదీలపై వురిశిక్ష రద్దుకావాలని కోరబడింది. జాతీయపోరాటంలో అసువులుబాసిన దేశభక్తులను అభినందించుచూ తీర్మానం చేయబడింది.



— కామ్రేడ్ బి. టి. రణదివె —

తరువాత పారిశ్రామిక సమస్యలపైననూ, గ్రీసుపైనా, రెడ్‌ఆర్మీ విజయాలపైనా తీర్మానాలు ఏకగ్రీవంగా అంగీకరించబడ్డాయి.

ప్రతినిధుల సమావేశం ప్రారంభమయ్యేటప్పటికి. తీర్మానాలన్నిటిమీద యేకీభావం కుదిరినట్లు వెల్లడైంది. ప్రతినిధులందరి ముఖాలు విప్పారినాయి. 1929 సంవత్సరపు నాటి ఘటనలు పునఃప్రదర్శి పబడవుగదా అని సంతోషించాము. గిరి, కాళప్పగార్లు, బి. టి. రణదేవ్, మిరాజకర్‌గార్లతో తీర్మానాలన్నిటిపైన యేకాభిప్రాయానికి వచ్చారు.

ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నిర్మాణంలో కొద్దిమార్పులు సూచించబడ్డాయి. వాటిలో వివాదగ్రస్తమైన అంశాలు యేవీలేవు. కాని బి. కె. ముఖర్జిముఠా ప్రశాంతంగా సమావేశం జరగటానికి యిష్టపడదు. కాలయాపనకై అనేక కుంటిప్రశ్నలు వేశారు. అఫిలియేషన్ ఫీజు విషయంలో 500 పైన సభ్యత్వంగల సంఘాలు సంవత్సరానికి రు. 20లు చెల్లించాలని మార్చబడింది. అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ పనిచెయ్యాలంటే, అఫిలియేషన్ రుసుము యెక్కువ చెయ్యవలసిన అవసరం ప్రతినిధులు అందరూ అంగీకరించారు. కాని బి. కె. ముఖర్జిమాత్రం దీనిపై వాదోపవాదాలు పెంచారు. ఆపూట యీ విషయంపై చర్చ తేలకుండానే, మర్నాటికి వాయిదా వెయ్యవలసివచ్చింది మర్నాటి సమావేశంలో ఆమోదింపబడ్డది.



[...], ఎన్. ఎం. జోషి, బాలచంద్రమీనన్

అధికారాన్ని భారత ప్రజల హస్తగతం చెయ్యనందుకు ప్రభుత్వచర్య విరసించబడింది. గాంధీజీ సూచనలను పెడచెవిని పెట్టటం, గత డిశంబరులో వేవెల్ వుపన్యాసం – యీరెండు ఘటనలు, ప్రతిష్టంభనను కొనసాగించుటకు బ్రిటిష్ ప్రభుత్వం అధికార పిపాస వెల్లడిఅగుతున్నదని, బ్రిటిష్ ప్రభుత్వం ఇండియాలో అవలంబించుతున్న పంథా బ్రిటిష్ ఫాసిస్టు వ్యతిరేక ఆదర్శాలకు వ్యతిరేకంగా వున్నదని. ప్రస్తుతం క్లిష్టపరిస్థితులవలన గల్గిన సమస్యలను పరిష్కరించుటకు యీ ప్రభుత్వంయొక్క అసమర్థత బహిర్గతమైనదని అభిప్రాయమును వెల్లడిచేసింది.

కమ్యూనిస్టు దృక్పథం

ఈ కమ్యూనిస్టుగ్రూపు సూచించిన తీర్మానం దేశాన్ని విషమ పరిస్థితులనుండి కాపాడుటానికి కేంద్రంలో బాధ్యతాయుతమైన జాతీయ ప్రభుత్వం స్థాపించాలని కోరింది. కమ్యూనిస్టు గ్రూపు ప్రతిపాదించిన సూచనలలోజపానుఆక్రమిత దేశాలవిమోచనకై భారత సైన్యంపాల్గొ టున్నదని వుదహరించబడింది. కాని మిగిలిన రాజకీయ గ్రూపుల వ్యతిరేకత వల్ల యీ విషయం కమ్యూనిస్టుగ్రూపు వుపసంహరించుకున్నది. తరువాత కమ్యూనిస్టు సూచనలలో అధికారాన్ని నిరాకరించుచూ ప్రభుత్వపు సాకులు వట్టి బూటకములని ప్రపంచమునకు విశదమైనదని, సామ్రాజ్యవాద ప్రభుత్వపు స్వార్థము బహిర్గతమైనదని, ఐక్యతద్వారానే ప్రభుత్వపుపాలసీని ఓడించగలమని, అందుకు గాంధి - జిన్నా లిద్దరు స్వయంనిర్ణయ సూత్రములను ఆధారంచేసుకొని పునఃప్రయత్నములు జరపాలని కోరబడింది. కాని, దీనిని కాళప్ప ప్రభృతులు అంగీకరించలేదు. ఈ సూచనబదులు, ప్రతిష్టంభన పరిష్కారం చేయటానికై రాజకీయ నాయకులు, గాంధి - జిన్నాలిద్దరు కేవలం భేదములను తొలగించుకొనుటకేగాక, అధికారమును గుంజుకొనటానికని కూడ వారుచేయు ప్రయత్నాలకు భారత కార్మికవర్గం హృదయపూర్వకంగాబలపరచుతుందని తెలియచేయబడింది.

ఇదిగాక ప్రత్యేకతీర్మానంగా సోషలిస్టు రాజ్యాంగవిధానంలోమాత్రమే. కార్మికవర్గానికి దేశసంపదను అనుభవించుటకు పూర్తిఅవకాశాలువున్నాయని యీసభవారు పూర్తిగా విశ్వసించుచున్నామని ప్రకటించబడింది

కమ్యూనిస్టు తీర్మానములోని సూచనలు ప్రజాకోటియొక్క మనోభావాలను ద్యోతకపరచుచున్నది భారత ప్రజాకోటికి ప్రాతినిధ్యం వహించుచున్న కాంగ్రెస్ - లీగులు రెండూ కూడా కొద్దిభేదాలతో ఈ స్వయంనిర్ణయసూత్రాన్ని అంగీకరించిన యి. కాంగ్రెసు-లీగులు యేకమై జాతీయప్రభుత్వ స్థాపనఅవసరాన్ని భారత దేశంలో జననమొం-



శ్రీ చక్రయ్య చెట్టియార్ ఆహ్వాన సంఘాధ్యక్షులు

దిన ప్రతివ్యక్తి అపేక్షిస్తున్నాడు. దీనిని వ్యతిరేకించుచున్నది కేవలం ప్రభుత్వపు తొత్తులుగా పనిచేస్తున్న రాయిస్టుగ్రూపు, కల్లోల పరిస్థితులు కొనసాగాలని [...]చుతున్న ఫార్వర్డుబ్లాకు, కాంగ్రెస్ సోషలిస్టు ముఠాలు. కరువుకాటకాలకు గురియై లక్షలాది సుపుత్రులనుగోల్పోయిన భారతదేశంయొక్క దౌర్భాగ్యస్థితిని కాంగ్రెస్ నాయకులుగ [...] జింపబడుచున్న గిరి, కాళప్పగార్లవంటి[...] కూడ గుర్తించకపోవటం కడు [...].

గిరిగారి పోకడ

ఈతీర్మానాన్ని ప్రవేశపెట్టుతూ, ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంస్కరణ [...] అవలంబించుతున్నదని వెక్కిరించారు గిరిగారు. బ్రిటిష్‌ప్రభుత్వంఅధికారం వదలు[...]టకు సిద్ధంగాలేదని బల్లగుద్ది చెపుతున్నారు. మిత్రమండలి - రష్యా, బ్రిటన్, అమెరికా దేశాలలో భారతస్వాతంత్ర్య విషయమై [...] పెట్టుటలేదట! ఈ ధోరణియింతటితో [...] లేదు. మన కార్మికసంస్థలు [...] అవి నెరవేర్చలేదట. ఇవి అంతేగాకుండా స్వరాజ్యంకంటె కరువుభత్యం సంపాదన తలపెట్టినయ్యట! ఇవి దేశస్వతంత్రం విషయమై మరచినయట! విభజనలేని భారత దేశమే శ్రేయస్కరమన్నారు.

గిరిగారి వుపన్యాసధోరణి ఉక్రోషమును వెళ్ళగ్రక్కుచున్నదిగాని, యదార్థ పరిస్థితులను అవగాహనచేసుకుని, ప్రజావుద్యమాన్ని నడుపుధోరణి కన్పట్టదు. ప్రపంచంలో [...] అని ఆదరించేవారు లేరని నిస్పృహ చెందుతున్నారు. బ్రిటిష్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు తీర్మానము, లేబరుపార్టీ సమావేశంలో కాంగ్రెసునాయకులను విడుదల చేయాలని ప్రతిష్టంభన అంతమొందించి జాతీయ ప్రభుత్వం స్థాపించాలని ఆమోదింపబడిన తీర్మానాలను గిరిగారెందువల్ల నిర్లక్ష్యం చేయవలసివచ్చింది? ప్రపంచప్రజల సానుభూతి అపేక్షించగల మనే విశ్వాసాన్ని గోల్పోవుటయేగాక, భారత కార్మికవర్గంమీదకూడ వీరు విముఖత వెల్లడిచేస్తున్నారు.

ధరలు విపరీతంగా పెరిగి, అల్లాడుతున్న కార్మికవర్గం కరువుభత్యంకోసం కృషిచేసిందని నిందించారు గిరిగారు. భారత ట్రేడు యూనియన్ కాంగ్రెసు సంస్కరణ వుద్ధ తొక్కిందనుటలో యిదియే కావచ్చు వీరి భావం. వీరి దృష్టిలో కార్మికవర్గం తన కర్తవ్యాన్ని నెరవేర్చలేదట! లేసిప్రాంతాలకు పరుకులు సరఫరా చేయుట, పీడితప్రజల దేశ రక్షణకు సరకులు తయారుచేయుట యివి వీరి దృష్టిలో

(మిగతా 8 వ పేజీలో)

కాన్ఫరెన్సు ప్రయాణం

— కథకుడు: కొసరాజు శేషయ్య

రాత్రి తెలతెలవారే సమయం. చుక్కలు మిలమిలలుతగ్గివెలవెలబోతున్నాయి. పక్షులు కలకలమంటూ నలుదిక్కులా పరువులెడుతున్నాయి. కోడికొక్కురో - కో అంది. లేదూడ అంబా అని పిలచింది.

లీల నిద్రనుండి అప్పుడే లేచింది. నిద్రలో చెదరిన గిరజాలు ముంగురులులాగా ముఖము మీద పడుతూన్నాయి. ప్రాకుగుండీ వూడి, భుజాలక్రిందికి జారింది. కండ్లు నలుపుకుంటూ ఆమె అటూ యిటూ చూచింది. ప్రక్క మంచముమీద తమ్ముడు విజయం యింకా నిద్రలో వున్నాడు. ఆ చూపులు యింకా యెవరికొరకో వెతకుతూన్నట్టున్నాయి. త్వరత్వరగా యిల్లూ వాకిలి కలియతిరిగింది. ఇంట్లో అమ్మ లలితమ్మ మజ్జిగ చేస్తోంది. లీల నెమ్మదిగా తల్లిదగ్గరకుపోయి. "అమ్మా అన్న యేడమ్మా" అంది.

లలితమ్మ మజ్జిగచేయడం ఆపలేదు. ఆమె చేతులమధ్య కవ్వం గిరగిరా తిరుగుతోంది. కుండలోని మజ్జిగ చల్ చలా యెగురుతున్నాయి. ఆమె హృదయంలో యేదో అలవికాని బాధ పడుతూన్నట్టు ఆముఖములో విదితమవుతూంది. బిడ్డవైపు తిరిగిచూచి యేమో చెప్పబోయి, వెంటనే సర్దుకుంది. ఒక్కక్షణం ఆగి ప్రేమ వుట్టిపడే స్వరంతో "అబ్బే. అదేమిటీ. ఆ గిరజాలు ముఖము మీదికి పడుతూన్నాయి. ప్రాకు సరిగా సర్దుకుని పిన్ను పెట్టుకో. ఇంకా చిన్నపిల్లవేనా. అబ్బాయినికూడా లేపి ముఖాలు కడుక్కోండి. అన్నం పెడతాను" అంది.

లీలకు కావలసిన సమాధానం అదికాదు. ఆమె సూటిగా తల్లిముఖములోకి చూచింది. అక్కడ నిరుత్సాహం, విరాళా అగుపిస్తున్నాయి. ఆమె మారుమాటాడకుండా ముఖం చిన్నపుచ్చుకుని, చేతులు నలుపుకుంటూ ఆవతలకిపోయింది. విజయం యింకా లేవలేదు. లీల అతనిదగ్గరకుపోయి "ఒరేయ్! అబ్బాయి! లేవరా, అన్నాయి వెళ్ళిపోయాడురా" అంటూ ఆతుర్దాగా అతన్ని లేపింది. విజయ మంచం మీదినుండి లేవకుండానే ఒకసారి ఆవులించి, అటూ యిటూ చూచి "ఆఁ వట్టిదే. అబద్ధం చెపుతూన్నావు" అన్నాడు లీల ముఖములోకి చూస్తూ.

లీల కండ్లు పెద్దవిచేసి, తలతిప్పుతూ "నిజంగా - అబ్బాయ్! అబద్ధంకాదు. యింకా నీవు లేచిచూడు. సైకిలు కూడా తీసుకుపోయాడు." అని స్పష్టంగా చెప్పింది. అగిరజాలు అల్లల్లాడేయి. ఆ చెవుల లోలకులు అటూ యిటూ వూగేయి. విజయం కత్తరపాటుతోలేచి యిల్లంతా కలియచూచేడు. అన్నాయిలేడు; సైకిలూలేదు. లీల నెమ్మదిగా "మనని తీసుకుపోకుండా అన్నాయి ఒక్కడే వెళ్ళిపోయాడు" అని అతనిచెవులో చెప్పింది. విజయం యేడ్పు ప్రారంభించేడు.

లీల నెమ్మదిగా బయటకు జారింది. మజ్జిగ చిలుకుతూన్న లలితమ్మ "బాబూ! యేడవకు: నేను యిక్కడ వున్నాను: రా! యేమి కావాలోచెప్పు" అని బిడ్డను పిలచింది. విజయం యేడుస్తూనే తల్లిదగ్గరకు పోయాడు. ప్రేమమయియగు లలితమ్మ అతన్ని బుజ్జగిస్తూ వెన్న పెట్టబోయింది. విజయ "నాకువద్దు" అంటూ ఆ వెన్నచేతిని తోసివేసి "అన్నాయియేడమ్మా!" అన్నాడు. లలితమ్మ నివ్వెరపోయి బిడ్డకేసి చూచింది. అతనెందుకు ఆ విధంగా మారాముపెడుతూన్నాడో ఆమెకు అర్థమయింది. పిల్లలు కాన్ఫరెన్సుకు పోవాలని పుబలాట పడుతూన్నారు.

*

ప్రసాదు పెద్దవాడు. నాలుగోఫారం చదువుతూన్నాడు. ఈ కాన్ఫరెన్సుకు అతను వాలంటీరు దళములో చేరేడు. ప్రస్తుతం ప్రయాణసన్నాహంలో వున్నాడు. భర్త రామం యిప్పటికి నాలుగు సంవత్సరాలనుండి డిటెన్షనులో వున్నాడు. ఒక కేసూ-విచారణా-శిక్ష. యేమీలేదు. అతని దగ్గరనుండి జాబు వచ్చి నెలరోజులపైగా అయింది.

అజైలులోయెలావున్నారో? ఆరోగ్యమెలా వుందో? అనే యోచనలు లలితమ్మను నిరంతరం వేధిస్తూఉంటాయి. పైపెచ్చు యీ పంసార భారం. పిల్లలు మహాసభకు పోదామని మారాము పెడుతున్నారు. ఏమిటి చేయడం? యెంతకాలం యీ దుర్భరవేదన? ఈ యోచనలతో ఆమెకు తలబరువెక్కి కండ్లవెంట నీరు కారాయి. విజయానికి అగుపించకుండా సర్దుకోవాలనే వుద్దేశ్యంతో ఆమె ప్రక్కకు తిరిగి పమిటతో కండ్లు తుడుచుకోడానికి ప్రయత్నించింది.

కాని చేతిలోని కవ్వంజారి క్రిందపడింది. మజ్జిగకుండ బోర్లపడింది. విజయం యేడ్పుమాని తల్లివంక బిత్తరపోయి చూచాడు.

ఆరేళ్ళయినా నిండని విజయం, తల్లి అవస్థను గ్రహించేడు. లలితమ్మ సర్దుకొని బిడ్డ వంక తిరిగి చూచింది. విజయం తల్లి రెండు కాళ్ళకు పెనవేసుకొని "అమ్మా నాన్న ఎప్పుడువస్తాడే" అన్నాడు.

ఆ పసిబిడ్డ ప్రశ్నకు సమాధాన మివ్వకుండానే లలితమ్మ విజయాన్ని తన రెండు చేతులతో పైకియెత్తి హృదయానికి హత్తుకుంది. వాకిట్లో సైకిలు గంట మ్రోగింది. "అడుగో! అన్నాయివచ్చేడు చూడు — చూడు!" అంటూ లలితమ్మ విజయాన్ని క్రిందికి దించింది.

ఒక చేతిలో వాలంటీరు బ్యాగు, రెండవ చేతిలో సైకిలు పంపూ పుచ్చుకొని ప్రసాదు లోపలకొచ్చేడు. లీల అతని వెనుకనేవుంది. ప్రసాదు తల్లివంక చూచి "అమ్మా" అంటూ యేమో చెప్పబోయాడు.

లలితమ్మ పెదవులమీద వేలువుంచి,ఏమీ చెప్పవద్దన్నట్టుగా కండ్లతో సౌజ్ఞ చేసింది. ఆ చూపులోని గూఢార్థం సూక్ష్మబుద్ధిగల లీల గ్రహించకపోలేదు. ఆమె మనస్సు విరాళతో చిందులు త్రొక్కింది. బిక్కముఖం పెట్టి తల్లి ముఖంలోకిచూస్తూ గద్గదస్వరంతో "అమ్మా కాన్ఫరెన్సుకు వూళ్లో అందరు బయలుదేరి పోతున్నారు. మనము కూడా యెందుకు పోగూడదు" అంది. విజయం తల్లికొంగు పట్టుకొని వ్రేళ్ళాడుతూ "అమ్మా నా యెర్రజెండా పట్టుకువస్తానమ్మా; మనము కూడా యిప్పుడే పోదాం" అన్నాడు.

లలితమ్మ వారికేమీ సమాధానం చెప్పలేదు. కాన్ఫరెన్సుకు పోవద్దని ఆమె యిదివరలో అనుకుంది, కాని పిల్లలను యెలా సమాధాన పరచాలో ఆమెకు తోచిందికాదు. ఆమె ఒకసారి ప్రసాదువైపు చూచింది. తల్లి పొందుతూన్న నిస్పృహాయతను ప్రసాదు గ్రహించాడు. ఇంతకుపూర్వం అతను యేవిషయం మీదనైనా తల్లికి సలహా యివ్వడానికి సంకోచించేవాడు. ఇక వాదనకు అసలు సాహసించనేలేదు. కాని ప్రస్తుతం యేమోచెప్పబోయాడు. అతని ముఖం యెర్రబారింది. మాటలు తడబడ్డాయి.

చివరకు ఆవేశంతో "అమ్మా! నాన్న జైలులో వున్నారనినీవు కాన్ఫరెన్సుకు రావడానికి సందేహిస్తున్నావు. నాన్న బయటవుంటే ఏమి చేసేవాడు? తప్పకుండా, కాన్ఫరెన్సుకు వెళ్ళేవాడు. మనందరినీ తీసికువెళ్ళేవాడు. అలాగే నీవెందుకు చేయకూడదమ్మా. నీవు కూడా బయలుదేరాలమ్మా!" అంటూ అతను తల్లివంక చూడకుండానే చేతిలోవున్నసంచి, పంపూ అక్కడపడవేసి బయటికిపోయాడు. లీల అతనితోకూడా పరుగెత్తింది. విజయం తనజెండా కొరకు వెతుక్కుంటున్నాడు.

. పొయ్యిమీద ఎసరు మసిలిపోతూ ధ్వనిచేస్తోంది. లలితమ్మ చేటతో బియ్యం బాగుచేస్తూ ఆలోచనలో పడింది. భర్తడిటెన్షనూ, కాన్ఫరెన్సూ, బిడ్డలవుత్సాహం. ఆమె మనస్సులో పరువులెడుతున్నాయి. ప్రసాదుమాట్లాడిన ఆ తుదివాక్యాలు రెండూ ఆమెనుకొంచెం కలవర పెట్టేయ్. "ఆయనగారెప్పటికైనా బయటపడతారా! అయ్యో నాబిడ్డలు, యీ సంసారం యేమి కానున్నాం." అనుకో సాగిందామె.

"అక్కాయ్, యింకా వంటకాలేదా" అనే పిలుపుతో ఆమెయోచన లాగిపోయాయి. వెనకకు తిరిగి చూచే సరికి చేతిలో "ప్రజాశక్తి" సంచిక ఒకటి పుచ్చుకొని తోటికోడలు కాంతం తన ముందు నిలబడింది. లలితమ్మపోయి వంకచూచి "అయ్యో! లేదు-కాంతం! ఎసరు పొంగిపోతూంది. ఒక్క నిమిషం-కూర్చో: బియ్యం కడిగి ఎసట్లోవేసి వస్తా" అంటూ ఆమెలేచి బావిదగ్గరకు వెళ్ళింది.

కాంతం నిలబడేవుంది. ఆమెకు యితర అలంకారాలేమీ లేకపోయినా, ఆవేషభాషలు చూస్తే కాలేజీ వదలిన విద్యార్థినిలాగా అగుపిస్తూంది. ఆమె తాలూకా మహిళాసంఘ అర్గనైజరు, జిల్లాకమిటీ సభ్యురాలు. ప్రస్తుతం గ్రామంలో కాన్ఫరెన్సుకు యెందరు బయలుదేరుతున్నారో ఒకలిస్టుతయారుచేసి వారికి కావలసిన సలహా లిస్తోంది.

లలితమ్మ యెసట్లో బియ్యంవేసి కూర ప్రయత్నంలో వుంది. ఆమె కాంతంవైపు చూచి "అదేమిటి! కాంతం,నిలబడేవున్నావు. కూర్చో. ప్రసాదు యిప్పుడే పోతావంటున్నాడు. పిల్లలు వూపిరాడనీయడంలేదు. వంటకూడా ఆలస్యమయింది. ఏమైనా పని మీద వచ్చేవా?" అంది.

కాంతం - కూర్చునేందుకు వ్యవధిలేదన్నట్టుగా కొంచెం పెదవి విరచి "అక్కాయ్, నాకు చాలా పనివుంది. వెంటనే పోవాలి. మీమరది కాన్ఫరెన్సుకు బండికడుతున్నారు. విన్నా. పిల్లలనుకూడా తీసుకు రమ్మంటున్నారు. ఇది చెప్పడానికే వచ్చేను" అంది.

లలితమ్మ వంకాయలు తరగడం ప్రారంభించింది. కాంతంవైపు చూడకుండానే ఆమె "యేమో! కాంతం నేనుచెప్పలేను. కాన్ఫరెన్సుకు రావడానికి నాకేమాత్రమూ మనస్సు పోవడములేదు. మీ బావగారిదగ్గరనుండిజాబు వచ్చి నెలపైగా అయింది. ఇంతకాలంజాబు వ్రాయకుండా వారెన్నడూ జాగుచేయలేదు ఆయనగారెలా వున్నారో? ఈపిల్లలు పోదామని గోలచేస్తున్నారు. అయినా నేను రాలేను" అని కొంచెం విచారాన్ని సూచిస్తూ మాట్లాడింది.

కాంతం కొంచెము ఆలోచిస్తున్నట్టు అగుపించింది. ఆమె ఒకసారి కంఠం సవరించుకొని స్పష్టమైన స్వరంతో "అదేమిటి.అక్కాయ్, బావగారు యీనెలలో మీకు జాబు వ్రాయలేదని, వారెలా వున్నారో అని సందేహించడానికేమీ ఆధారంలేదు. బహూశా ఈ నెల జాబులు వారి స్నేహితులకు వ్రాసి,మనకు వ్రాసి యుండకపోవచ్చు. ఈ మాత్రానికి నీవు కాన్ఫరెన్సుకు రానవడమేమీ బాగులేదు. కామ్రేడ్స్ అందరూ అక్కడకు వస్తారు. విశేషాలేమైనా వుంటే అక్కడ తెలుస్తాయి. బయలుదేరుఅక్కాయ్,పోదాం" అంది.

లలితమ్మ వంకాయలు తరగడం పూర్తి కావచ్చింది. ఆమె ముఖంలో కొంచెంవుక్రోష చిహ్నాలు అగుపించేయి. కఠినమైన స్వరంతో యీసడింపుగా "ఆఁ తెలుస్తూనేవున్నాయి విశేషాలు. ఈ నాలుగు సంవత్సరాలనుండి యెవరికి కాబట్టిందీ నేనూ - నా పిల్లలూ!" అంటూ ఆమెయింకాయేమో చెప్పబోయింది. కాని కంఠం వణికింది. ఆచేతిలోవున్న వంకాయముక్కలు గిన్నెలో వేసికొట్టింది. రెండుముక్కలు చెదిరి అవతలపడ్డాయి.

కాంతానికి కొంచెం వుద్రేకంవచ్చింది. చురచురలాడుతూ లలితమ్మ కేసిచూచింది. ఆమె తలవంచుకుని పుల్లిపాయలు వొలుస్తూంది. కాంతం చేతులురెండూ ముడుచుకొని, ఒకకాలు గడపమీద పెట్టి. గంభీరమైన స్వరంతో "అక్కాయ్-సామాన్యులలాగా నీవుకూడా యీవిధంగా మాట్లాడుతావేమమ్మా? బావగారితోపాటు యింకా యీ రోజున వేలకొలదీ డిటిన్యూలు, రాజకీయ ఖైదీలు జైళ్ళలో మ్రగ్గుతూన్నారు. వారి విడుదలకొరకు ప్రజలుకృషిచేస్తూనేవున్నారు. ఈవిషయం నీకూతెలును. ప్రజలంతా ఏకమయి పనిచేస్తే ఒక్క రాజకీయఖైదీల విడుదల మాత్రమేకాదు; జాతీయప్రభుత్వం కూడా యేర్పడుతుంది. దానితో శతాబ్దాలుగా యీపరపాలనలో మనముపడుతూవున్న కష్టాలన్నీ అంతమవుతాయి." అని ఒక చిన్నఉపన్యాసం యిచ్చింది.

లలితమ్మకు అంతా బోధపడిందో లేదో గాని, ఆమె లేచి కండ్లుతుడుచుకొంది. ఒక పెద్దనిశ్వాసం విడిచి "కాంతం - నేనుకూడా వస్తే తిరిగివచ్చేవరకు యీయిల్లు పాడుపడి వుంటుంది. పాడిగేదె యిప్పుడే కొంచెం దారిలో పడుతూంది. నేను లేకపోతే అది కాస్తా నానా తీరు-తారు అవుతుందేమో. ఏమిచేయమంటావు" అంటూ ఆమె కాంతం ముఖంలోకి చూచింది. కాంతం విజయసూచకంగా నవ్వి "అక్కాయ్; అదీ ఒక సమస్యేనా? మనముతిరిగివచ్చేవరకు మాఅమ్మను చూస్తూవుండమని చెబుదాం. ప్రయాణమవ్వు" అనిచెప్పి తాను చరచరా వెళ్ళిపోయింది. ఈ సంభాషణవింటూ నిలబడిన లీలా, విజయులు ఆనందంతో తల్లిచుట్టూ గంతులువేశారు.

★

రోడ్లన్నీ జనసమ్మర్దంలో నిండి యిరువైపులా బండ్లతో క్రిక్కిరిసివున్నాయి. కాన్ఫరెన్సు ప్రదేశానికి ఒక మైలుదూరంలో లలితమ్మ వున్న బండిని ఆపుచేయాలనివచ్చింది. పొద్దుటే వూరేగింపు (మిగతా 10వ పేజీలో)

గంజికోసం వేచియున్న క్షుధార్తులు



చిత్రకారులు: అంట్యాకుల పైడిరాజుగారు మద్రాసు స్కూల్ ఆఫ్ ఆర్ట్సులో శిల్పము, చిత్రలేఖనము, అభ్యసించారు. మన దేశంల్లో అనేక ప్రదర్శనాలలో వీరు ప్రథమ బహుమతులను పొందారు. భారత, పాశ్చాత్యచిత్రలేఖనా పద్ధతులలో బాగా చెయితిరిగినవారు. ఈ చిత్రమూ, గతవారం ప్రకటించిన చిత్రమూ, ఆంధ్ర అభ్యుదయ రచయితలమహాసభ సందర్భములో చిత్రప్రదర్శనశాలలో ప్రదర్శించబడింది.

(8 వ పేజీ తరువాయి) యేర్పాట్లు: ఆరోజు కార్యక్రమం నోటీసులు కాంతం అందరికీ పంచిపెట్టింది.

అరుణోదయ మయ్యేసరికే ఆ ప్రదేశ మంతా అతికోలాహలంగా వుంది. బండ్లు అలంకరిస్తూన్న రైతులువారికితోడ్పడుతూన్న వారి భార్యలు, యెడ్లను ముస్తాబుచేస్తున్న రైతు యువకులు, చీరెలు సింగారించుకుంటూన్న యువతులు, ఇండాలకొరకు పేచీలు పడుతూన్న పిల్లలు-ఆ తగవులు తీర్చేవారి తల్లులు, మోటార్లు ఆర్డరులో పెట్టుకుంటూన్న డ్రైవర్లు, బేడ్జీలు తగిలించుకుంటూన్న వాలంటీర్లు, కొసినుబెల్టులు సవరించుకునే కెప్టెన్లు. అక్కడికక్కడకు పరువులెడుతూ వసులు పురమాయిస్తూ, నోరుచించుకుంటూన్న అగ్ర నైజర్లు: యెవరిదోరణి వారిదేనా, ఒకరి కొకరికి సంబంధంలేదా, అంతా అయోమయమా: అంతా గందరగోళమా అన్నట్టుగావుంది. కాని, ఒక్క అరగంట తరువాత బిగిల్ (శంఖారావం) వినబడగానే యెవరి నియమితస్థానాలకు వారు గప్‌చిప్‌గా వెళ్ళేరు. క్రమమైన పద్ధతిలో మిలిటరీ తరిఫీదు పొందేరా అని ఆశ్చర్యపడేట్టు - వేలకొలదీ వున్న ఆ వాలంటీర్లు, అసంఖ్యాకులుగా వున్న రైతులు, రంగురంగుల చీరెలతో ఆ దృశ్యానికే వన్నెతెస్తూన్న వేలకొలదీ స్త్రీలు బారులుతీరి నిలబడ్డారు. నాయకులతో వున్న బండ్లు ముందునడచేయి. వుత్సవం బయలుదేరింది. ఐక్యకంఠంతో నినాదాలు మిన్నుముట్టేయి. వారితలలపై జండాలు రెపరెపలాడేయి. స్త్రీంచెవులలో లోలాకులు తళతళ మెరసేయి.

లలితమ్మకూడా వారిమధ్య వుంది. ఆ నినాదాలు వింటూన్నప్పుడు ఆమె శరీరం ఆలకరించినట్టుండేది.కొంతంక్రాసుబెల్టులతగిలించుకుని నినాదాలిస్తూ వెనుకకూ ముందుకూ పరువులెడుతూంది. లలితమ్మ ఆమెను చూచి "అయ్యో - దీని దుంప తెగా: ఈ కాంతం బొత్తిగా మగరాయుడై పోయింది" అనుకుంది. ఆమె ధ్యాసమంతా విజయంమీదే వుంది. ఒకసారి నెమ్మదిగా కాంతానికి పొజ్ఞచేసి "విజయ మేమయ్యాడో కొంచెంచూడు" అని బ్రతిమాలుతూ చెప్పింది. కాంతం చిరునవ్వునవ్వి "వాడికేమీ పరవాలేదు; కారులో కూచోబెట్టేము" అంది. సామాన్యంగా ఒక్క మైలుదూరం నడిచేందుకు యెంతో శ్రమపడే లలితమ్మ ఆరోజు వుత్సవంలో మూడు గంటలసేపు సునాయాసంగా నడిచింది.

వుత్సవం ఆగిపోగానే యెవరి మకాములకు వారు చేరుకున్నారు. ప్రసాదు తల్లి దగ్గరకుపోయి "అమ్మా, కాళ్ళు నొప్పిగా లేవూ - చాలదూరం నడిచేవు" అని పలుకరించేడు. లలితమ్మ చిరునవ్వునవ్వి, బిడ్డముఖముకేసి చూచింది. అతనికళ్ళ వుత్సాహం, ఆనందంలో ఓలలాడుతూ ఆమెకుస్వాతంత్ర్య మిచ్చేయి. లీలా, విజయులుఇతరపిల్లలతో చేరి ఆటలపాటలలో కేరింతలు కొడుతూన్నారు. ఆ ఆనందంతో ఆమె కళ్ళుతడిఅయ్యేయి.

ఆమె ఆప్యాయంతో ప్రసాదును దగ్గరకు తీసికొని చెదరివున్న అతని క్రాపుసవరిస్తూ "లేదు - బాబూ - యీ కార్యమేన్పు అందరు ఆహర్నిశలు నిద్రాహారాలుకూడా మాని, యెంత శ్రమపడుతూంటే యీ పనులన్నీ జరుగుతూన్నాయి. వీరి త్యాగశక్తి,వీరికున్న సహనము చూస్తూంటే నేను అన్నీ మరచిపోయాను. నిజానికి యింతదూరం యెలా నడవగలిగేనో నాకూ ఆశ్చర్యంగానేవుంది. కాని కాళ్ళుమాత్రం యేమీ నొప్పిగాలేవు. త్వరగావంటచేస్తాను; భోజనాలు చేతురుగాని" అంటూ ఆమె వంట ప్రయత్నంలోపడింది.

సాయంకాలం బహిరంగసభలో ఉపన్యాసాలన్నీ లలితమ్మ అతిశ్రద్ధగావిన్నది. అవిజ్ఞానదళాలు, వారిఆటలు, పాటలు ఆమెను బాగా ఆకర్షించేయి. వుపన్యాసాల అనంతరం పార్టీకి విరాళాలిచ్చి తోడ్పడవలసిందని నాయకులు విజ్ఞప్తిచేశారు. వెంటనే నలువైపుల నుండీ ప్రజలు గుంపులు గుంపులుగా లేచి వేదిక దగ్గరకు పరుగులెత్తారు.

అక్కడ వారు యిచ్చింది యేమిటి?

కూలీ, తన దగ్గర మిగిలిన చిల్లరకాస్తా అక్కడ పెట్టేను. రైతు, పైపంచముడివిప్పి దానిలోవున్న రూపాయలు గుప్పెటతో తీసి యిచ్చేరు. విద్యార్థులు, వుపాధ్యాయులు, గుమాస్తాలు, తమతమ పర్సులుతీసి నోట్లు లెక్కపెట్టి యిచ్చేరు. యువకులు గడియారాలు, వుంగరాలు, ఫౌంటెను పెన్నులు, యిచ్చేరు. స్త్రీలు గొలుసులు,గాజులు,ముక్కుపుడకలు, మట్టెలు యిచ్చేరు.

ఒక అరవైయేండ్ల ముసలమ్మ జనసమ్మర్దిలో వేదికదగ్గరకు పోలేక, ఒక ప్రక్కగా నిలబడి చూస్తూంది. ఒక వాలంటీరు ఆమె దగ్గరకుపోయి "యేమిఅవ్వా: దేనికియిక్కడ నిలబడ్డావు? ఏమి కావాలి?"అని అడిగేడు. ముసలమ్మ చిరునవ్వు నవ్వి "నాకు యేమీ వద్దు, బాబూ: యిందాక అమీటింగులో మాట్లాడిన వాను మా అబ్బాయే. ఈవత్తిడిలో నేను అక్కడకు పోలేను. ఇదుగో నాచేతులకు నాలుగు వవరసుల మురుగులున్నాయి. ఇవి తీసుకుపోయి అక్కడ యిచ్చిరా" అని వగర్వంగా చెప్పింది.

లీల లోలకులు యిస్తానని చిందులు తొక్కింది. "అయ్యో, నీమచ్చుమాయ, మళ్ళీ రేపే చేయించమని యేడుస్తావు. నా గాజులు యిస్తున్నాలే" అని అంది లలితమ్మ.

"నేను యిక అసలు లోలకులే పెట్టుకోను" అంటూ అవియిచ్చేందుకు పరుగెత్తింది లీల. "అయ్యో కంసాలికి మజూరైనా యివ్వలేదు" అనుకుంది లలితమ్మ. అమ్మా "నేను కూడా యేమైనాయిస్తానమ్మా" అంటూ మారాముపెట్టేను విజయం. లలితమ్మ తన వ్రేలి వుంగరం తీసి అతనిచేత యిప్పించింది.

ఒక్క అరగంటలోనే కొన్ని వేల పైకం, మరికొన్ని వేల విలువచేసే వెండిబంగారు వస్తువులు అక్కడ పోగయ్యేయి.

ఈ ఉత్సాహం, త్యాగంచూసిన లలితమ్మ హృదయం జలదరించింది. సంతోషంతో కళ్లు చెమ్మగిల్లాయి.

ఇదంతా యిచ్చింది యెవరు? కోటీశ్వరులు కాదు. కూలీ శ్రమను దోచుకునే పరిశ్రమాధికారులు కాదు, రైతులను పీడించే జమీందార్లు కాదు. లక్షలకొలదీ గడించే వ్యాపారస్తులు కాదు.

అహర్నిశలూ శ్రమపడే కూలీలు. సుఖమెరుగని రైతులు, ప్రెస్సుపనివారు, కొలిమి పనివారు. కాటా పనివారు. బండ్ల పనివారు. తోళ్ళపనివారు. మునిసిపల్ పనివారు. ఒక్క మాటలో చెప్పాలంటే, బీదప్రజలు మాత్రమే యిచ్చేరు. అది ప్రజలపార్టీ. తమ పార్టీని పోషించుకోవలసిన బాధ్యతను వారు గుర్తించేరు. అందుచేతనే వారు యెట్టిత్యాగానికైనా వెనుదీయడం లేదు.

ఈ దృశ్యాలన్నీ లలితమ్మలో చాలమార్పును తీసుకువచ్చేయి. ఆమె కంటె చిన్నలూ—పెద్దలూ, స్త్రీలూ—పురుషులూ అక్కడక్కడ యెందరో వున్నారు. వారంతా ఒకే ఆదర్శముకొరకు త్యాగదీక్షతో పార్టీ జండా క్రింద పాటుపడుతున్నారనే విషయం ఆమె గ్రహించింది. తను కూడా వారందరిలో ఒకరిననే భావం ఆమెకు కలిగినప్పుడు ఆమె లోలోపల గర్వపడింది.

ఆమెకు ఆవేశం వచ్చినట్టయింది. వుత్సాహంతో కాంతాన్నిపిలిచి యేమో చెప్పాలను కొంది. కాని నోటివెంట మాటరాలేదు. కాంతం తెల్లపోయి చూచింది. లలితమ్మ సిగ్గుపడి కాంతాన్ని తన రెండుచేతులమధ్య లాక్కొని "యేమీలేదు కాంతం, నేను ఇప్పటిమంచి నిన్ను కామ్రేడు అనిపిలుస్తాను" అని యెంతో ప్రయత్నంమీద అంది. కాంతం కిలకిలా నవ్వి చప్పట్లుకొట్టింది. లీలా విజయులు కేకలు కొట్టేరు.

(9 వ పేజీ తరువాయి) సంభాషణ' అని ప్రదర్శించారు. జోషికి డబ్బులుయిచ్చినట్లు, ఆకాశవాణి 'ద్రోహి' అని తిట్టినట్లూ నటన. దీన్నిచూచి సహించలేక ప్రేక్షకులుఅసమ్మతి తెలిపారు. పోలీసువాళ్ళ మళ్ళీ తయార్. 200 మందికిపైగా ప్రజలుసభనుంచి లేచిపోయారు; సభ ముగిసింది.

ఊరేగింపు జరిపి బయటకువెళ్ళినవారు చౌకులో సభ పెట్టారు. రంగా, కాశేశ్వరరావుల అవకతవకలు ప్రజలకు తెలిపారు. మళ్ళీ,యిచటికి పోలీసులు తయారయ్యారు. కామ్రేడ్ ఆంజనేయులుపై రహదారి అడ్డంగా సభ పెట్టాడని కేసుపెట్టినట్లు తెలుస్తూంది.

చూచారా! రంగా, కాశేశ్వరరావుగార్ల ఖర్మ. విప్లవం అంటూ బయలుదేరి పోలీసువారి రక్షణక్రింద మనవలసిన గతి పట్టింది. కేసులు పెట్టించడానికి పోలీసులచుట్టూ, వారి మిత్రులు తిరుగుతున్నారు. తరువాత జాతీయరచనా మండలి అనే కొత్త జోలి సంస్థను ఏర్పాటు చేసికున్నారు. కాశేశ్వరరావుగారు. దాన్లో భూపతి, ఇండియాలో మార్క్సిజం తెలసింది ఒక జయప్రకాశ నారాయణగారికే నన్నారు. ఆంధ్రదేశంలో "రత్నంలాటి భావసంపద, రచనాదృష్టి కలిగినవాడు మైనేని రామకోటయ్య ఒక్కడే" అన్నాడు. ఇదేకామోసు! అభాగ్యుడికి దౌర్భాగ్యుడి సర్టిఫికేటు అంటే!

యూరపులో బోల్షివిజానికి వ్యతిరేకత పేరుతో హిట్లరు బయలుదేరి చావుదెబ్బలు తిన్నాడు. చర్చిల్ గ్రీసులో కమ్యూనిస్టు వ్యతిరేకతతో బయలుదేరి "చావుతప్పి కన్నులొట్టపోయి" బయటపడ్డాడు. ఇచట కమ్యూనిస్టు వ్యతిరేకతతో బయలుదేరినవారి గతి ఇంతే.

కమ్యూనిస్టులు ప్రజాసేవ చేస్తున్నారు. ప్రజలను విశ్వసించి పనిచేసినంతకాలం వారికేమీ లోటులేదు. రంగా, కాశేశ్వరరావుగార్ల అబద్ధాలు, నిందలు వారిని భయపెట్టవు. జయప్రకాశను పట్టించారనే శుద్ధఅబద్ధాన్ని నమ్మేవారెవరూ నేడు లేరు. అబద్ధప్రచారం చేసేవారినే కట్టికుడుపుతుంది. ఏమంటే, సత్యం ఎన్నటికీ దాగదు. బయటపడి తీరుతుంది.

రాష్ట్ర విద్యార్థికాంగ్రెసు సభ అనే పేరుతో పిలిచిన సభ విశేషాలు యివి. ఇందులో విద్యార్థులకిచ్చిన సందేశం ఏమీలేదు; కార్యక్రమ మూలేదు. కమ్యూనిస్టులను తిట్టడమే ప్రధాన ఆశయంగా కన్పించింది. అందుచే యిది విద్యార్థులసభ కాదు. కమ్యూనిస్టు వ్యతిరేకుల మహాసభ అంటే సరిపోతుంది.

★ యుద్ధసమీక్ష

తూర్పుప్రష్యాలో 2 లక్షల నాజీసేనల దిగ్బంధనం

ఉత్తర సైలీషియా ఖాళీ - నాజీల పలాయనం

—మద్దుకూరి చంద్రశేఖరరావు

జర్మన్ రేడియోలో వాన్‌ఫ్రిట్ష్ యిలా వాపోయాడు. "సోవియట్ సైన్యాలు జర్మనీ గడ్డపైకి ముంచెత్తుకు వస్తున్నాయి. మన స్త్రీలు, పిల్లలు పడమటి వైపుకు పారిపోతున్నారు. మన రోడ్లన్నీ అంతులేని కాందిశీకుల సమూహాలతో నిండిపోతున్నాయి. ఇపుడు మనమున్న దురదృష్టస్థితిలో జర్మన్ హైకమాండు వ్యక్తులను రక్షించడానికి ప్రయత్నించడం సాధ్యంకాదు. మన ప్రభుత్వానికి రామన్న ప్రమాదాన్ని ఎదుర్కోడమే నేడు ప్రధాన కర్తవ్యం"

ఈ ప్రకటన జర్మన్ అధికారులు ఎంత గాభరా పడుతున్నారో తెలుపుతుంది. జర్మన్లు రాజీ సూచనలు చేస్తున్నారనే వదంతులు కూడ పత్రికలు ప్రకటించుతున్నాయి. కాని రష్యన్ పత్రికలు స్పష్టపరచినట్లుగా వాతితో సంధి ఎన్నటికీ పొసగదు. నాజీ సైన్యాల పీచమడచి బెర్లిన్‌లో ప్రవేశించి, యుద్ధకారకులైన పాపిష్టి హంతకులకు ప్రాయశ్చిత్తం చేయాలి. తరువాత జర్మన్ ప్రజలతో రాజీ. అందాకా సోవియటు సేనలు ప్రకటించినట్లుగా "శత్రువును చుట్టుముట్టి నాశనం చేయుటే" ఎర్రసైన్యాల ఆశయం.

సోవియట్ రథం

మార్షల్ స్టాలిన్ యుద్ధవ్యూహం అంచనా ప్రకారం సాగిపోతూంది. మెరుపు యుద్ధం వలె శత్రువుల కన్నులను మిరుమిట్లు గొల్పుతూంది. జర్మన్ రక్షణ శ్రేణులు చిందరవందరయ్యాయి. శీతాకాలపు దాడిలో 27వ తేదీవరకు 86 వేల జర్మనులు ఖైదీలుగా పట్టుబడ్డారు. 2 లక్షల 95 వేలు చచ్చారు. ఎన్నో లక్షలు గాయపడ్డారు. యుద్ధ రంగాల నుండి పడమటకు పోతున్న రైళ్ళన్నీ గాయపడిన వారితో నిండివున్నాయి.

400 మైళ్ళ యుద్ధ రంగంలో 150 డివిజన్ల ఎర్రసైన్యం, టాంకుల, విమానాల పూర్తిమద్దతుతో ముందుకు తోసుకుపోతూంది.

ఉత్తరాన జనరల్ చెర్నికోవ్‌స్కీ 15 డివిజనుల సైన్యంతో తూర్పుప్రష్యాలోకి చొచ్చుకుపోయాడు. దుర్భేద్యమనుకొన్న సరస్సులను దాటాడు. 100 మైళ్ళకు పైగా దాటిపోయి ముఖ్యపట్టణమైన కోనిస్‌బర్గ్‌కు 4 మైళ్ళ దగ్గరకు వెళ్లాడు. బయట రక్షణలను భేదించాడు. నగరంకోసం తీవ్రమైన యుద్ధం జరుగుతోంది.

మార్షల్ రకోసొవస్కీ 21 డివిజన్లతో దాడి ప్రారంభించాడు. వార్సాకు ఉత్తరాన బయలుదేరి జర్మనుల తుడిచిపెడుతూ,దక్షిణవైపునుంచి తూర్పుప్రష్యాలో ప్రవేశించాడు. వందలకొలదీ జనపదాలనుఆక్రమించుతూ బాల్టిక్ సముద్రతీరాన్ని చేరాడు. ఉత్తరానవున్నమమారు 2 లక్షల జర్మన్ సైన్యాలను వేరుపరచాడు. ఇటు డాంజిగ్ నగరానికి 25 మైళ్ళలో వున్నాడు. తూర్పు ప్రష్యాఅంతా పలపలా కాగుతున్న మూసలావుంది. సోవియట్ టేరంగులు, చుట్టుముట్టబడిన జర్మన్ సైన్యాలను ముక్కచెక్కలుగాచేసి నాశనం చేయడానికి ప్రయత్నించుతున్నాయి. మొత్తం తూర్పుప్రష్యాలో మూడింట రెండు వంతులభూమిని ఎర్రసైన్యం ఆక్రమించింది.

మార్షల్ జుకావ్ 30 డివిజన్లతో దాడి ప్రారంభించాడు. ఒకదెబ్బలో పార్శ్వభంగం చేసి వార్సాను పట్టుకొన్నాడు. శత్రువులను వెన్నంటి తరుముతున్నాడు. రైల్వే-రోడ్డు కేంద్రమైన పోజనాన్ నగరం దాటివెళ్లాడు. పోజనాన్‌నుచుట్టుముట్టారు. ఎర్రసైన్యంఇంకా ముందుకు తోసుకుపోయింది. 27వ తేదీనాటికి బెర్లిన్ నగరానికి 140 మైళ్ళలో వుందని మాస్కోవార్తలుచెబుతున్నాయి. జర్మన్ వార్తలు బెర్లిన్‌కు 90 మైళ్ళలో వున్నాయనీ బ్రాడెన్‌బర్గ్‌రాష్ట్రంలో ప్రవేశించాయనీ తెలుపుతున్నాయి. కాని వీటిని మాస్కో రూఢిపరచలేదు.

దక్షిణ పోలెండులో మార్షల్ కోనీవ్ 48 డివిజన్లతో దాడి ప్రారంభించాడు. రెండు వందల మైళ్ళకుపైగా శత్రువులను తుడిచిపెట్టాడు; జర్మనీలోకి ప్రవేశించాడు. ఓడర్ నదిని సమీపించాడు. సైలీషియాకు ముఖ్యపట్టణం బ్రెస్లావగరం పొలిమేరలలో తీవ్రయుద్ధం సాగుతోంది. ఉత్తర సైలీషియా నుండి జర్మన్లు పలాయనం చిత్తగించారు. ఇది బొగ్గుగనులకు, పరిశ్రమలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం. ఆక్రమిత దేశాలనుండి బానిసలుగా ప్రజలను ఇక్కడకు తెచ్చి జర్మనులు ఊడిగంచేయించుకొన్నారు. ఇక్కడ బట్టలమిల్లులుకూడ వున్నాయి. ఈ ప్రాంతాన్ని ఖాళీచేసి పారిపోడమంటే నాజీలకు ఏగతి పట్టనున్నదో అందరికీ బోధపడుతుంది.

ఇంకా దక్షిణాన జనరల్ పెట్రోవ్ 20 డివిజన్లతో దండయాత్ర ప్రారంభించాడు. కార్పేతియన్ పర్వతాలకు రెండువైపులా పురోగమనం జరుగుతోంది. ఈ సైన్యాలు 165 మైళ్ళు ముందుకు పోయాయి. స్లోవేకియాలో సగంపైగా చొచ్చుకుపోయారని ఆఖరివార్తలు చెబుతున్నాయి.

ఇంకో రెండుసైన్యాలు మార్షల్ మాలినోవస్కీ, టోల్బుఖిన్‌ల నాయకత్వాన సిద్ధంగా వున్నాయి. 70 డివిజన్లు వీరు తయారుగా పెట్టుకున్నారు. ఇవి బ్రాటిస్లావ్ గండిద్వారా వియన్నాపైకి దాడి చేస్తాయని తోస్తుంది.

మార్షల్ స్టాలిను పన్నిన బ్రహ్మాండమైనఈయుద్ధవ్యూహంలోపడి శత్రుసైన్యాలు గిలగిల తన్నుకుంటున్నాయి. ఎటుచూచినా జర్మన్లకు దిక్కుతోచడం లేదు. స్టాక్‌హోం వార్తప్రకారం నాజీలు ఉత్తరజర్మనీ నంతను వదలివేస్తారనే వదంతులున్నాయి. బెర్లిన్ నగరాన్నుంచి ప్రభుత్వ కార్యాలయాలను మ్యూనిక్‌వైపు మార్చారని కొన్ని వార్తలు తెలుపుతున్నాయి.

హిట్లరు హడావుడిగా పశ్చిమరంగాన్నుంచి కొన్ని సైన్యాలను తూర్పుకు తరలించుతున్నాడు. ఇటలీ నుంచి కూడ జర్మనులు తమ సైన్యాలను ఉపసంహరించుకునేలా కనపడుతున్నారు. ఇలా మార్పబడిన సైన్యాలలోనివారు కొందరు అపుడే రష్యన్లకు ఖయిదీలుగా చిక్కారు.

ఇది అదునుగా తీసికొని పడమరనుంచి ఆమెరికన్‌దళాలు సీగ్‌ఫ్రీడ్ లైనుపై దాడి సాగించడానికి ప్రయత్నించు తున్నాయని ఆఖరివార్తలు తెలుపుతున్నాయి.

★

ఆ ఖ రి వా ర్త లు

మార్షల్ జుకావ్ నాయకత్వం క్రింద సాగుతున్న సైన్యాలు జర్మనీలో ప్రవేశించాయి. బెర్లిన్‌కు 95 మైళ్లలో వున్నాయని మార్షల్ స్టాలిన్ ప్రకటన తెలుపుతోంది. జుకావ్ క్రింద 35 జనరల్స్ సైన్యాలను నడుపుతున్నట్లుకూడ యీ ఆర్డరులోపేర్కొనబడింది. అనగా ఈదాడి ఎంత పెద్దయెత్తున సాగుతోందో స్పష్టమవుతోంది.

ఉత్తరాన బాల్టిక్‌రేవు అయిన 'మెమెల్' నగరాన్ని రష్యన్లు స్వాధీనం చేసికొన్నారు. 'కోనిగ్స్‌బర్గ్' వీధులలో వంకుల సమరం సాగుతోంది.

మొత్తం తూర్పు ప్రష్యాలో నాలుగింట మూడువంతులు శత్రుశేషం లేకుండా ఎర్ర సైన్యం తుడిచివెట్టింది.

బ ర్మా లో

బర్మాలో మిత్రరాజ్యాలసైన్యాలు అక్యాబు ఆక్రమించాక, క్రమంగా బర్మాలో తమ సైన్యాలను ఉపసంహరించుకోడమే జపానువాళ్ళ ఆశయంగా కన్పించుతోంది. బ్రిటిషు నావికాసైన్యం చెరుబాదీవిని ఆక్రమించాయి.

ముందు ముందు మధ్యబర్మాలో తీవ్రయుద్ధాలు సాగవచ్చునని మిత్రరాజ్యసేనానులుఅభిప్రాయ పడుతున్నారు.

ఉత్తరబర్మానుంచి చైనాకుపోయే లీడో రోడ్డును మిత్రరాజ్యసైన్యాలు స్వాధీనం చేసికొన్నాయి. మూడు సంవత్సరాల అనంతరం మిత్రరాజ్యాలనుంచి ఆయుధాలు సప్లయిచేసే మొట్టమొదటి కాన్వాయ్ చైనాకుచేరింది. ఈ దారిని విరివిగా సప్లయిలు అందడం కష్టమన్నమాట నిజమే. కాని విమానసప్లయిలు చాలక బాధపడేకంటె యిది కొంతమెరుగు.

ఇండియా ప్రభుత్వఆహారసభ్యుడైన సర్. శ్రీ వాత్సవతో ఒక సుబేదార్, హోలీ పండుగనాటికి రంగూన్ చేరాలని ఇండియాసైన్యాలు ఆశించుతున్నట్లుగా తెలిపాడు.

ఫిలిప్పైన్స్ యుద్ధం

ఫిలిప్పైన్ దీవులలో కల్లా పెద్దది లూజాన్ దీవి. దీవిపై దిగిన అమెరికాసైన్యాలనుమెక్ ఆర్థర్ సేనాని నడుపుతున్నాడు.శత్రువును తరుముతూ అమెరికాసైన్యాలు ముందుకు పోతున్నాయి. ఫిలిప్పైన్స్‌కు ముఖ్యపట్టణమైన 'మనిలా' నగరానికి అమెరికన్లు 35 మైళ్ళ దూరంలో వున్నారని ఆఖరివార్తలు తెలుపుతున్నాయి.

అమెరికా విమానాలు జపాన్ నావలపైన విపరీతంగా దెబ్బతీస్తున్నాయి. రైకూ దీవుల ప్రాంతంలో 75 జపాను నావలను ముంచివేశాయి. పసిఫిక్ నావికాసైన్యాలకు నాయకుడైన ఆడ్మిరల్ నిమిట్జ్ అమెరికన్ విమానాలు 20వ తేదీ దాడులలో మొత్తం 1,25,000 టన్నుల జపాన్ ఓడలను ముంచాయని ప్రకటించాడు.

శనివారంనాడు అమెరికా విమానాలు జపాన్ రాజధాని 'టోకియో' పైన బాంబుల వర్షం కురిపించాయి.

సైగాన్‌లోవున్న మిలిటరీ కేంద్రాలపైన కూడ అమెరికా విమానాలు దెబ్బతీశాయి.

29—1—45

ప్రసూతి - శిశుపోషణ

★

పై పుస్తకంకొరకు ఆర్డర్లపై ఆర్డర్లు మా ఆఫీసుకు వస్తూన్నాయి. ప్రకటించిన పుస్తకాలన్నీఅయిపోయాయి. తిరిగి మార్చి మొదటి వారానికి తయారవుతాయి. అప్పుడు పంపగలం.

మేనేజరు "ప్రజాశక్తి"

ఉత్తరవిశాఖ క్షామనివారణకు కళావేత్తల సహాయం

ఉత్తర విశాఖ క్షామపరిస్థితులు హృదయ విదారకంగా ఉన్నాయి. తోటి ప్రజలకు ఇంత సాయముచేయని మన కళాసంపత్తుదేనికి? మన ముందరి భయంకర క్షామచిత్రములకు మన హృదయం స్పందించకపోతే మన కళాప్రయోజనం ఏమిటి? ఈవిషయంలో అఖిలభారత ప్రశస్తిగాంచి సుప్రసిద్ధ సంగీత కళా వేత్త "వాయువీన సరస్వతి" ద్వారం వేంకటస్వామి నాయుడుగారు ఆంధ్రకళావేత్త లందరికీ మార్గదర్శకు లయ్యారు.

20—1—45 న ఉత్తర విశాఖ క్షామనివారణనిధికి, ద్వారం వెంకటస్వామి నాయుడుగారు అనకాపల్లిలో ఒక ఉచితప్రదర్శనం ఇచ్చారు. సుమారు రు 500 లు వసూలైంది: సుప్రసిద్ధ కళావేత్తలగు ద్వారం నరసింగరావు, కోలంక వెంకటరాజుగార్లు కూడా ఉచితంగా పక్కవాయిద్యాలు వాయించారు. గానసభలో చాగంటి గంగబాబు, ద్వారం బాబూరావు (నాయుడుగారి కుమారుడు) కూడా పాల్గొని సహాయపడ్డారు.

ఇలా ఈ సుప్రసిద్ధ కళావేత్తలంతా క్షామనివారణనిధికి సాయపడి, ఆంధ్రదేశంలో మార్గదర్శకులైనందుకు మా అభివందనాలు.

★ ప్రపంచ ప్రఖ్యాతిగడించిన ఆంధ్ర చిత్రకారుడు

దామెర్ల రామారావు

శ్రీ విస్సా అప్పారావుగారు

కీర్తిశేషులైన దామెర్ల రామారావు గొప్ప ప్రఖ్యాతిగడించిన చిత్రకారుడు. ఆంధ్రకళా సరస్వతియొక్క గారాపుబిడ్డ. నవీన కళారాధకులలో అగ్రగణ్యుడు. చిత్రకళకు, నవ్యత, సుకుమారత, రమణీయత కల్పించినాడు. అజంతా చిత్రకళయందు ఆనాడు, ఆంధ్రుడుజూపిన కళాకౌశల్యము, భావనాశక్తి తెలుగునాడులో ఈనాడుకూడ కలదని చూపుటకో యన్నట్లు ఒక క్రొత్తమార్గమునుద్రొక్కి, ఆంధ్రుల పేరుప్రతిష్ఠలను హిందూదేశమంతటను మారుమ్రోగునట్లు చేసిన ప్రతిభాశాలి. అట్టివానిపేరు స్మరించి, అతని జీవితచరిత్రమును తెలిసికొని, అతని కళాసేవా స్వరూపమును కొంతవరకైన గ్రహించుటకొరకై వర్ధంతిసభలు జరుపుట మిక్కిలి యవసరము. ఆంధ్ర అభ్యుదయ రచయితలట్టి కార్యక్రమమునకు పూనుకొనుట మిక్కిలి సమంజసము. దేశాభ్యుదయమునకు మిక్కిలి తోడ్పడగలదు. ఈ పుణ్యాత్ముని జీవిత కళాసేవలనుగురించి క్లుప్తముగా ఆంధ్రులకు విన్నవించుచున్నాను.

పుణ్యనదియగు గోదావరీ తీరమందుండి పేరుగాంచిన రాజమహేంద్రవరమున కీర్తిశేషులైన దామెర్ల రమణారావుపంతులుగారికి రెండవకుమారుడుగా రామారావు 1897 మార్చిలో జన్మించెను. దామెర్లవారి కుటుంబము కళావైదుష్యమునకు పేరుగన్నది. చిన్ననాటినుండియు కళాంకురములు రామారావులో మొలకలెత్తి పుష్పింప దొడగినవి. పాఠశాలలో పిల్లలందరితోటిబాటు మామూలు శిక్షణ, విద్య, రామారావునకుండలేదు. అంత లేదని ఎవరునూ వగవలేదు. రామారావునకు పదునాల్గేండ్లువయస్సు వచ్చుసరికి, ఓ. జె. కూల్డ్రేయను ఒక గొప్ప విద్యాధికుడు, కళారాధకుడు, రాజమహేంద్రవర కళాశాలకు ప్రధానాచార్యులుగా యుండుట తటస్థించినది. అదృష్టవశమున చిన్నవయస్కుడగు రామారావు కూల్డ్రేగారిని కలసికొనుట తటస్థించినది. అది గొప్ప శుభసమయము. కూల్డ్రేగారు చిన్నవాని కళాకౌశలమును, ప్రతిభను ఆ ముహూర్తమందే గుర్తించగలిగిరి. ప్రోత్సాహపెట్టినచో ఈ యువకుడు అచిరకాలములోనే ఒక గొప్ప వ్యక్తికాగలడని విశ్వసించుకున్నారు.

కళాభ్యాసం

కూల్డ్రేగారి యాదరాభిమానములు కారణముగా, 1916 లో, బొంబాయిలోని స్కూల్ ఆఫ్ ఆర్ట్ కళాక్షేత్రములో రామారావు ప్రవేశించెను. ప్రవేశించిన కొలదిదినములకే అతని శక్తిసామర్థ్యములు వెల్లడికాజొచ్చెను. ప్రథమతరగతిలో ప్రవేశింపనక్కరలేదని పైతరగతిలోనికి చేర్చుకొనిరి. అక్కడ విద్య నభ్యసించిన మూడుసంవత్సరముల కాలంలో తోటి విద్యార్థులేమి, విద్యగరపు కళాచార్యులేమి, ఇటువంటి ప్రతిభావంతుడగు విద్యార్థి ఏనాడూ కళాభవనమునకు వచ్చియుండలేదని మెచ్చుకొనిరి. మేయో మెడల్ మొదలగు బహుమతులన్నింటిని రామారావే గణింపగలిగెను. నాటినుండి నేటివరకు బొంబాయి కళాక్షేత్రమువారు, రామారావు తమవాడని గర్వపడుచున్నారు. నేర్చుకొనవలసినదంతయు పూర్తిచేసుకొని 1920 లో బొంబాయి విడిచిపెట్టెను. ప్రకృతి నారాధించి ప్రకృతి సౌందర్యము నుపాసించి, తన్మయత్వముతో కళాసిద్ధిని పొందవలెనను పిందుమనసుతో పట్టణములనొల్లక కథియవార్ దేశమందలి పల్లెలు, తోటలు, అరణ్యములు సంచారము చేసెను. అజంతా, ఎల్లోరా మొదలగు గుహలను, కళాలయములను దర్శించి సేవించెను.

ఈ సందర్భములోనే తను వ్రాసిన చిత్రములను అహ్మదాబాదులో ప్రదర్శించి కొన్నిటిని కొన్నివేలరూపాయలకు విక్రయించెను. శాంతినికేతనముపోయి ఐదుమాసములుండెను. ఆ సమయమునకు మహాకవి రవీంద్రుడచ్చటకి విచ్చేసియుండిరి. పదినిమిషములలో ఠాకూరుగారి చిత్రమును రామారావు చిత్రించి ఆ మహామహుని చేతికిచ్చెను. అతని హస్తనైపుణ్యమును కన్గొనినందున అచిరకాలములోనే ప్రపంచ ప్రఖ్యాతిగాంచగల గొప్ప చిత్రకారుడవు కాగలవని రవీంద్రుడు రామారావును దీవించెను. శాంతినికేతనమున తన మంత్రులకు, రాజకుమారులకు పరిచయముచేసెను. ఆ కారణమున రాజకుమారుల చిత్తరువులను శాంతినికేతనమున కొన్నాళ్ళుండి వ్రాసెను. తరువాత ఢిల్లీ, ఆగ్రా, రాజపుత్రస్థానము మొదలగు ప్రదేశములుజూచి 1920 సెప్టెంబరు నాటికి స్వగ్రామమగు రాజమహేంద్రవరము చేరెను. కొన్ని మాసములుమాత్రమే ఉండి 1921 లో జగన్నాథము, భువనేశ్వరము మొదలగు కళాక్షేత్రముల దర్శించి, వంగదేశీయ నూతన కళాకేంద్రమగు కలకత్తా చేరెను. అవనీంద్రనాథ్‌ఠాకూర్ మొదలగు సుప్రసిద్ధ చిత్రకారుల కలసికొనెను. వారి పద్ధతులను పరిశీలించుకొనెను. ఆ సమయమున కలకత్తాలో జరిగిన చిత్రకళా ప్రదర్శనమందు తన చిత్తరువులను ప్రదర్శించెను. అందు "ఋష్యశృంగుని బంధనము" అను చిత్రమునకు గవర్నరుజనరల్ బహుమానము పొందెను. అప్పుడే అతని "గోదావరీ సౌందర్యము" అను చిత్రమును రీడింగు ప్రభువు కొనుక్కొనెను.

ఇట్లు ఒకటి రెండేండ్లు దేశమంతటను తిరిగి నూతన భావములతో పొంగి పొరలుచు ఇంటికి తిరిగివచ్చెను. అన్ని పద్ధతులలోను అజంతా పద్ధతి రామారావు మనస్సును చూరగొన్నదని చెప్పవచ్చును. అజంతా, అమరావతి శిల్పములు శుద్ధ ఆంధ్ర శిల్పములని యతడు గ్రహించెను. కనుక అటు యమూల్యములగు ప్రాచీనాంధ్ర కళా శిల్ప సాంప్రదాయములను నూతనశోభతో ఉద్ధరింపవలెనను యభిలాషతోను, ఆపద్ధతిని చిత్రరచన చేసి ఆంధ్రదేశమున నూతన విధానమున విద్యార్థులను తయారుచేయవలెనను యుద్దేశముతోను ఆంధ్ర (భారతీయ) కళాపరిషత్తును (Andhra School of Indian Art.) 1922 లో రాజమహేంద్రవరమున స్థాపించెను. ఇట్టి నూతన భావములు, ఆశయములు పురికొల్పగా, స్వతంత్రముగా జీవితమును గడుపుచు, ఒక సందేశమును కళాప్రపంచమున కందజేయవలయునను దీక్షతో తన ప్రత్యేక శైలిని వ్యక్తపరుప నారంభించెను. ఇట్లు మూడేండ్లకాలము గడచుసరికి రామారావు ఖ్యాతి, కళానైపుణ్యము, దేశమంతటను ప్రాకిపోయినది. 1924-25 సంవత్సరములలో జరిగిన వెంబ్లీ ప్రదర్శనములలోనేకాక, కనాడాలోని టొరంటో అఖిలదేశ కళాప్రదర్శనములోనికి పంపబడిన ఇతని చిత్రములు, ఇతని పేరుప్రతిష్ఠలు దేశాంతరములలోకూడ నెలకొనునట్లుచేసినవి. రామారావువద్ద పనినేర్చిన శిష్యులలో వరదా వెంకటరత్నము, చేమకూరి సత్యనారాయణ, భాగీరథి, సత్యవాణి (రామారావుసతి) బుచ్చికృష్ణమ్మ (రామరావు సోదరి) గార్లు ముఖ్యులు. మొదటి ఇద్దరి చిత్రములుకూడ వెంబ్లీలో ప్రదర్శింపబడినవి.

అకాలమరణము

ఇట్టి శిష్యులతో మహోన్నతముగా కళావైభవము పెంపొందుచున్న కాలములో ఆంధ్రుల దురదృష్ట కారణముగా తిరుపతికి పోయియున్న కాలమందు మసూచి జాడ్యమంకురించి పిషమించుటచేత 1925 సంవత్సరము ఫిబ్రవరి 6 వ తేదీని రాజమహేంద్రవరములో భౌతిక శరీరమును విడిచి, రామారావు అకాలమరణమువాతబడెను. మృతిచెందునాటికి 27 ఏండ్లయినను నిండలేదు. కృషిచేసినకాలము మూడేండ్లు [illegible] వంతటి గొప్ప పనిచేసిచూపిన కర్మవీరుడు రామారావు. అతని పూర్వజన్మ సంస్కారమంతటి శక్తివంతమైనది. ఒక ప్రదర్శనశాల నంతటను నింపగలిగినన్ని చిత్రములను రామారావు వ్రాసియున్నాడు. ఒకమార్గమా, ఒక రకమా, ఒక విషయమా — పూర్తిగా తయారైనవి — తైలచిత్రములు 34, నీటిరంగుల చిత్రములు 129, పెన్సిలుతో వ్రాసినవి 250. ఇవిగాక చాలాపుస్తకములు చిత్తుచిత్రములతో నిండియున్నవి. ఇవన్నియుగాక, మిక్కిలి ప్రఖ్యాతి జెందినవియు, అమ్మకమైపోయినవియు లేక గొప్ప ప్రదర్శనములకు ఎరువుగా పంపినవియు 49 చిత్రములు దేశమందంతటను చెదరియున్నవి.

ప్రముఖుల జోహార్లు

రామారావు అకాలమరణవార్త వెల్లడి కాగానే, విచారమును వెలిబుచ్చుటకై రాజమహేంద్రవరము, బందరు, పిఠాపురము, చెన్నపురి, బొంబాయి మొదలగు పురములలో స్మారకసభలు జరిగినవి. చిత్రకళాశాలాధ్యక్షులు, సుప్రసిద్ధ చిత్రకళాచార్యులు, కళాభిమానులు సానుభూతినితెలిపిరి; దుఃఖించిరి. ముఖ్యమైన వార్తాపత్రికలన్నియు సంపాదకీయములను వ్రాసినవి. భారతదేశముయొక్క ఆశాజ్యోతి ఆరిపోయినదని, భారత కళాప్రపంచమునకు తీరనిలోటని, రామారావు ప్రారంభించిన పనిని కొనసాగించుభారము దేశీయులదని, రామారావుపేర చిత్రకళామందిరమును నిర్మించి, అతని శిష్యులను ప్రోత్సహించి ఆంధ్ర కళాపరిషత్తును నిర్విఘ్నముగా సాగించుట విధియని, దానివలన రామారావు ఆత్మకు శాంతి గలుగునని, అదియే శాశ్వతమైన స్మారకచిహ్నమని, రామారావు నిరాడంబరజీవియని, ఒక మహాపురుషుడని, ఇంకా ఎన్నెన్నోరీతుల వార్తాపత్రికలు వ్రాసినవి.

రామారావు మరణవార్త వినగానే రాజమహేంద్రవరములోని కాలేజీలు, హైస్కూళ్ళు, పాఠశాలలు మూసివేసిరి. పురపాలక సంఘమువారు ప్రత్యేకసభచేసి విషాదమును వెలిబుచ్చిరి. పురజనులొక మహాసభను ఏర్పరచిరి. ఆసభ సమయమునకు తెలుగు దేశమందలి నాయకులందరూగాక, అవనీంద్రనాథ్‌ఠాకూర్, బి. వి. లా, ప్రమోదనాథకుమార ఛటర్జీ, మృణాళినీకన్య, డాక్టరు కజిన్సుమొదలగు కళాభిజ్ఞులు, గొప్ప ఉద్యోగులు, బ్రెల్వీ మొదలగు పత్రికాధిపతులు, సానుభూతిని దెలుపు ఉత్తరములు, తంతివార్తలు పంపిరి. ఆసభకు ఆంధ్ర భీష్ములగు న్యాపతి సుబ్బారావుగా రధ్యక్షులు. అధ్యక్షులుపపాదింపగా, సర్.ఆర్. వేదమ్‌దొరగారు బలపరుపగా ఈక్రింది తీర్మాన మేకగ్రీవముగా ఆమోదింపబడినది. "దామెర్ల రామారావు జ్ఞాపకార్థమై ఒక చిత్రకళామందిరమును నెలకొల్పుటకు తగిన ధనమును సమకూర్చవలెను." దీని నిర్వహణకై ఒకసంఘ మేర్పాటు చేయబడినది.

ఆ ఉద్రేకము, ఆ యావేశము క్రమముగా చన్నగిల్లిపోయినవి. పని జరుగలేదు. రామారావు ఎవరో తెలియని స్థితి క్రమముగా ఏర్పడుచున్నది. ఇది ఆంధ్రుల కీర్తి, ప్రతిష్ఠలకు, కార్యదీక్షకు ఒక నిరుత్సాహకరమగు గుర్తు. దేశస్థులు, రాజమహేంద్రపురవాసులు మరచినను, తగినపని చేయలేకున్నను, రామారావు కుటుంబమువారు మాత్రము దీక్షబూని మహా నిరుత్సాహకరమగు అంధకారమందు నున్నది [illegible] వెలిగించి [illegible] రామారావుగారి [illegible] గారగు దామెర్ల వెంకటరావుగారు వారింటిలో 1925 లోనే, రామారావు చిత్రములన్నింటి నమర్చి, రామారావుపేర చిత్రకళామందిరమును స్థాపించినారు. అనేక దేశనాయకులు దానిని పోయి చూచుచువచ్చిరి. మహాత్ముడు కూడ చూచి సంతోషించినారు.

మన కర్తవ్యం

1937 లో రామారావు కుటుంబము వారందరు ఉదారభావముతో చిత్రములన్నింటిని మహాజనుల యధీనముచేయుచు రామారావు పేర నొక స్మారకసంస్థ నేర్పరచి, ధర్మకర్తలను నియమించుచు సంస్థను రిజిస్టరు చేయించిరి. ఇట్లు మహత్తరమగు కార్యము చేసినందులకు ఆకుటుంబమువారందరు వందనీయులు. ఈ రామారావు స్మారక ధర్మకర్తల సంఘముయొక్క ముఖ్యోద్దేశములు రెండు.

1. రామారావు స్మారకముగా చిత్రశాలను కట్టించి చిత్రములందు నెలకొల్పుట.

2. రామారావుయొక్క ప్రత్యేక చిత్రకళా వ్యాప్తికొరకై చిత్రకళాలయమును స్థాపించుట.

ఈకార్యములు త్వరలో సాగించవలసిన బాధ్యత ఆంధ్రదేశస్థులపైనున్నది. దీనికి అధమము 25,000 రూపాయలు కావలెనని యంచనా వేయబడినది. ధనమూలం మిదం జగత్తని వేరే చెప్పనక్కరలేదుగదా. ఎంత ఉత్సాహము, సానుభూతి చూపించినను కార్యసాధనకై ఉదారమగు విరాళములనిచ్చి, ఈ ఉద్యమమును కొనసాగించి, ఈ ప్రయత్నమును బూనుకొన్న ధర్మకర్తృసంఘమునకు ఆంధ్రమహాజనులందరు తోడ్పడవలసినదని వినయపూర్వకముగా మనవిజేయుచున్నాము.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada.

END OF ISSUE